


ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 9 ఆగస్టు 2026 పేజీలు : 8


# భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల నీటిని వినియోగిస్తాం



నిర్మల్ జిల్లాలోని ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాజెక్టుల నీటిమట్టం, సాగునీటి లభ్యత, పంటల సాగు, పంట మార్పిడి విధానాలు తదితర అంశాలపై నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశం అనంతరం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు అవసరమైన మేరకు వర్షపాతం నమోదైనప్ప టికీ, కొన్ని మండలాల్లో సుమారు 20 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు తెలిపారు.

# రూ.450 కోట్ల రుణాల ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం



ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం..

ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు సవాల్

గూడెం, విశ్వనాథ ఆలయాల అభివృద్ధి పనులు శ్రావణమాసంలోగా ప్రారంభం



# మంచిర్యాలలో వర్షం విచిత్రం...

# పంటల వైవిధ్యీకరణపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో నీటిలో ప్రతి బొట్టును పొదుపుగా వినియోగించాలని



ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ

# పంటల వైవిధ్యీకరణపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి**

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,**

**ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో నీటిలో ప్రతి బొట్టును పొదుపుగా వినియోగించాలని**





**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్‌తో కలిసి వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులతో వర్షపాతం పరిస్థితులు, సాగునీటి లభ్యత, పంటల సాగు, పంటల వైవిధ్యీకరణ, రైతుల సమస్యలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిలో మొదటి ప్రాధాన్యత తాగునీటికి ఇవ్వాలని, నీటి వృథాను పూర్తిగా నివారించి అవసరానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి వనరులు, కాలువల నిర్వహణను సక్రమంగా చేపట్టడంతో పాటు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామస్థాయిలో రైతులను కలిసి పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని, నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో అధిక నీటి అవసరం ఉన్న పంటలు సాగు చేయడం వల్ల కలిగే నష్టాలు, దిగుబడులు తగ్గే అవకాశాలను ముందుగానే తెలియజేయాలని అన్నారు. తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడంతో పాటు కూరగాయల సాగుపైనా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కనీస మద్దతు ధర అందుబాటులో ఉంటుందనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకునేలా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. వ్యవసాయం సాగునీటికి సంబంధించిన ప్రతికూల వార్తలు, ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. రైతులకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నీటి విడుదల, కాలువల నిర్వహణ, పంటల సాగు తదితర అంశాల్లో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు నష్టం కలుగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో నీటిలో ప్రతి బొట్టును పొదుపుగా వినియోగించాలని, ఎక్కడా నీటి వృథా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు ప్రయోజనమే ప్రధాన లక్ష్యంగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని, రాజకీయ ఉద్దేశాలకు రైతులు ప్రభావితం కాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల కర్ణమామిడి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఫామ్ పాండ్‌ను రైతులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఇప్పటికే నారు పోసిన రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా కడెంరిజర్వాయర్ నుంచి ఆదివారం ఉదయం నీటిని విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుంచి నూతన చేయూత పింఛన్ల జారీ ప్రక్రియ ప్రారంభమవుతుందని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు చేనేత కార్మికులతో పాటు ఫైలేరియా, డయాలసిస్ రోగులకు చేయూత పింఛన్లు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 15వ తేదీ నుంచి నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుండగా, మిగిలిన ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతులకు నీటి లభ్యత, పంటల సాగు, పంటల వైవిధ్యీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మార్కెట్ పరిస్థితులపై అధికారులు నిరంతరం అవగాహన కల్పించాలని, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీల చైర్మన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులు, ఏఈలు, డీఈలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ములు మలుపు వద్ద ప్రమాదాల నివారణకు చెట్ల తొలగింపు

**సారంగాపూర్, ఆగస్టు 08,ప్రజా జ్యోతి** ప్యారమూర్ నుంచి బీరవెల్లి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు, పిచ్చిమొక్కలు విపరీతంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఏర్పడింది. దీంతో గ్రామ సర్పంచ్ మకునూరి వరలక్ష్మి సాయన్న ఆదేశాల మేరకు రోడ్డు పక్కన, ముఖ్యంగా మలుపు వద్ద వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించారు.మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టడంతో వాహనదారు



లకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రమాదాల నివారణకు అవకాశం ఏర్పడింది. గ్రామ ప్రజలు సర్పంచ్ చొరవను అభినందించారు.

## కనీస వేతన చట్టాలను కచ్చితంగా అమలు చేయాలి

**హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్**




**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ కనీస వేతన చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన హెచ్ఎంఎస్ సమావేశంలో ఎండి హుస్సేన్‌ను హెచ్ఎంఎస్ మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షుడిగా నియమిస్తూ నరెడ్ల శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను దెబ్బతీస్తోందని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాల పేరుతో కార్మికులను దోపిడీ చేస్తూ తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రాథమిక సౌకర్యాలు సైతం పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర రక్షణ కల్పించే చట్టాలను రూపొందించడంలో పాలకులు విఫలమయ్యారని అన్నారు. అంగన్వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఆర్టీసీ, మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది, 108, 104 ఉద్యోగులు, ప్రైవేట్ ఆసుపత్రుల కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, పెయింటింగ్, మార్బుల్, ఎలక్ట్రిషన్, ప్లంబర్, సెంట్రింగ్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఉపాధి సమస్యలు, తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నరెడ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతన చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల అమలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాల కల్పన, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమ పథకాల అమలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హెచ్ఎంఎస్ నిరంతరం పోరాటం చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తుందని నరెడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎండి హుస్సేన్ నాయకత్వంలో మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో హెచ్ఎంఎస్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు అసంఘటిత రంగ కార్మికులను పెద్దఎత్తున సంఘటితం చేస్తామని తెలిపారు. షాపింగ్ మాల్స్, హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, ప్రైవేట్ ఆసుపత్రులు, సెక్యూరిటీ గార్డులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, అడ్డా కార్మికులు తదితర రంగాల్లో కమిటీలను ఏర్పాటు చేసి సభ్యత్వాన్ని విస్తరిస్తామన్నారు .హెచ్ఎంఎస్ మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఎండి హుస్సేన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హెచ్ఎంఎస్ సంఘ విస్తరణ, కార్మిక సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు .ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపర్తి సాయి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షఫీ, జిల్లా కార్యదర్శి తగరం, దున్నపోతుల రమేష్, శ్రీనివాస్, పలపు శ్రీనివాస్, నడం రాజిరెడ్డి, ఎండి అజీమ్, అనంతుల మహేష్, జమ్మిచెట్టు చందు, బొమ్మరవేణి సురేష్, రాజు, గారి మహేష్, పెసరి పవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రక్షణ పరికరాలు, పనిముట్ల కొరత

## కార్మికుల భద్రతను గాలికొదిలిన యాజమాన్యం.. తక్షణమే పరికరాలు సరఫరా చేయాలి

### తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు

**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు రక్షణ పరికరాలు (పీపీఈ), పనిముట్లు, యంత్రాల విడిభాగాల కొరత తీవ్రంగా ఉందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టి.బి.జి.కే ఎస్ ) నాయకులు ఆరోపించారు రక్షణే ప్రథమం అని చెబుతున్న సింగరేణి యాజమాన్యం ఆచరణలో మాత్రం కార్మికుల భద్రతను నిర్లక్ష్యం చేస్తోందని సంఘం నాయకులు విమర్శించారు. షెడ్యూల్ ప్రకారం అందించాల్సిన హెల్మెట్లు, షూలు, సాక్సులు, కళ్లద్దాలు, రైన్‌కోట్లు వంటి కనీస రక్షణ పరికరాలను మూడు నెలలు దాటుతున్నా సరఫరా చేయకపోవడం యాజమాన్యం వైఫల్యానికి నిదర్శనమన్నారు. అదేవిధంగా సింగరేణి అండర్‌గ్రౌండ్ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు, వివిధ విభాగాల్లో ఉత్పత్తికి అవసరమైన పనిముట్లు కూడా సక్రమంగా అందుబాటులో లేవని తెలిపారు. కోల్ కట్టర్, టింబర్‌మెన్ ఉపయోగించే రాడ్లు, బిట్లు, రూఫ్ సపోర్టింగ్‌కు అవసరమైన సిమెంట్, రెజిన్ క్యాప్సూల్స్, డాగ్నైల్స్ (కీలలు), యంత్రాల విడిభాగాలు, ఆయిల్స్‌తో పాటు మైనింగ్, టెక్నీషియన్లు వినియోగించే పరికరాల కొరతతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న పరికరాల్లోనూ నాణ్యత లోపించడం వల్ల పని ప్రదేశాల్లో కార్మికులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. పనిముట్లు, యంత్రాల విడిభాగాలు సకాలంలో అందుబాటులో లేకపోవడం ఉత్పత్తి, ఉత్పాదకతపై కూడా ప్రభావం చూపుతోందని, యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేకపోవడానికి ఇదొక ప్రధాన కారణమని సంఘం నాయకులు తెలిపారు. రక్షణే ప్రథమం, ఎల్లప్పుడూ రక్షణ, చివరి వరకు రక్షణ అని చెబుతున్న



యాజమాన్యం అదే స్థాయిలో రక్షణ పరికరాలు, పనిముట్లు సమకూర్చకపోవడం వల్ల కార్మికుల భద్రతకు తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణాలకు, భద్రతకు సంబంధించిన అంశాల్లో నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే సింగరేణి వ్యాప్తంగా అవసరమైన పీపీఈ కిట్లు, పనిముట్లు, నాణ్యమైన యంత్రాల విడిభాగాలు, ఇతర భద్రతా సామగ్రిని అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేసింది. కార్మికుల శ్రమను గౌరవించి, వారి భద్రతకు భరోసా కల్పిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు అవసరమైన చర్యలను యాజమాన్యం తక్షణమే చేపట్టాలని కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెట్టం లక్ష్మణ్, సెంట్రల్ సెక్రెటరీ పొగాకు రమేష్, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అన్వేష్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు ఎండి లాల, గద్దం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# మంచిర్యాలలో వర్షం విచిత్రం...

**పగలు ఎండ.. రాత్రి వర్షం.. ఒక్కసారిగా జోరందుకుంటున్న వానలు**

**వెంపల్లిలో అత్యధికంగా 60 మి.మీ.. దండేపల్లిలో అత్యల్పంగా 1.6 మి.మీ. వర్షపాతం**

**జిల్లా సగటు 17.5 మి.మీ.. సాధారణం కంటే 80 శాతం అధికం**

**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో వర్షాకాలం ప్రారంభమైన పుటి నుంచి వాతావరణం విచిత్రంగా మారింది. పగటిపూట ఎండ తీవ్రంగా ఉండటం, రాత్రివేళల్లో వర్షాలు కురవడం సాధారణంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం పగలంతా వర్షం కురిసి, రాత్రికి వాతావరణం సాధారణ స్థితికి చేరుకుంటోంది. ఈ క్రమంలో శనివారం జిల్లాలోని పలు మండలాల్లో వర్షం కురిసింది. వర్షాకాలం ప్రారంభంలో ఒక్కసారిగా జోరుగా కురిసిన వానలు పట్టణ ప్రజల్లో భయాందోళనకు గురిచేసిన విషయం తెలిసిందే. జిల్లాలో శనివారం నమోదైన మండలాల వారీ వర్షపాతం వివరాలను అధికారులు విడుదల చేశారు. వివరాల ప్రకారం వెంపల్లి మండలంలో అత్యధికంగా 60 మి.మీ. వర్షపాతం నమోదైంది. కన్నెపల్లి 46.4 మి.మీ., భీమిని 36.8 మి.మీ., నెన్నెల 27.5 మి.మీ., కోటపల్లి 23.6 మి.మీ., బెల్లంపల్లి 23.1 మి.మీ., తాండూర్ 19.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. మంచిర్యాలలో 13.9 మి.మీ., నస్పూర్‌లో 13.1 మి.మీ., మందమర్రిలో 11 మి.మీ. వర్షం కురిసింది.



| No.of Mandals with Rainfall Status | Large Excess -1 | Excess -7 | Normal -9 | Deficient -1 | Large Deficient -( |
|---|---|---|---|---|---|

Mandal-wise Rainfall (mm) Data   Export to Excel :

| Sno | Mandal | Today's Rainfall(mm) | | | Cumulative Rainfall (mm) on 08/08/2026 | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Actual | Normal | Deviation(%) | Actual | Normal | Deviation(%) | Status |
| 1 | Jannaram | 2.1 | 14.3 | -85 | 678.0 | 610.2 | 11.0 | Norma |
| 2 | Dandepalle | 1.6 | 11.4 | -86 | 388.1 | 552.2 | -30.0 | Deficier |
| 3 | Luxettipet | 2.9 | 7.9 | -63 | 656.4 | 523.4 | 25.0 | Excess |
| 4 | Hajipur | 3.0 | 9.2 | -67 | 717.7 | 584.9 | 23.0 | Excess |
| 5 | Kasipet | 13.4 | 6.4 | 109 | 760.7 | 517.7 | 47.0 | Excess |
| 6 | Tandur | 19.6 | 6.1 | 221 | 667.5 | 512.4 | 30.0 | Excess |
| 7 | Bheemini | 36.8 | 8.6 | 327 | 607.5 | 563.6 | 8.0 | Norma |
| 8 | Kannepalli | 46.4 | 8.8 | 427 | 604.8 | 572.9 | 6.0 | Norma |
| 9 | Vemanpalle | 60.0 | 10.6 | 466 | 657.6 | 545.1 | 21.0 | Excess |
| 10 | Nennal | 27.5 | 9.1 | 202 | 637.3 | 580.7 | 10.0 | Norma |
| 11 | Bellampalle | 23.1 | 6.3 | 266 | 875.6 | 521.9 | 68.0 | Large Excess |
| 12 | Mandamarri | 11.0 | 8.6 | 27 | 772.8 | 550.8 | 40.0 | Excess |
| 13 | Mancherial | 13.9 | 9.0 | 54 | 803.5 | 576.4 | 39.0 | Excess |
| 14 | Naspur | 13.1 | 8.5 | 54 | 678.8 | 578.3 | 17.0 | Norma |
| 15 | Jaipur | 5.8 | 12.5 | -53 | 651.3 | 560.5 | 16.0 | Norma |
| 16 | Bhimaram | 5.6 | 11.7 | -52 | 536.9 | 536.3 | 0.0 | Norma |
| 17 | Chennur | 5.3 | 14.0 | -62 | 597.8 | 583.8 | 2.0 | Norma |
| 18 | Kotapalle | 23.6 | 10.8 | 118 | 533.5 | 562.2 | -5.0 | Norma |
| | District Average | 17.5 | 9.7 | 80 | 657.0 | 557.4 | 18.0 | Norma |

**దండేపల్లిలో అత్యల్పం.. 1.6 మి.మీ..................**

ఇక జిల్లాలో అత్యల్పంగా దండేపల్లి మండలంలో 1.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. జన్నారం 2.1 మి.మీ., లక్షెట్టిపేట 2.9 మి.మీ., హాజీపూర్ 3 మి.మీ., చెన్నూర్ 5.3 మి.మీ., భీమారం 5.6 మి.మీ., జైపూర్ 5.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. మొత్తంగా జిల్లాలో శనివారం సగటున 17.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. సాధారణంగా ఈ రోజుకు 9.7 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, సాధారణం కంటే 80 శాతం అధికంగా వర్షం కురిసింది.

**68 శాతం అధికంగా బెల్లంపల్లి.. దండేపల్లిలో లోటు............**

ఆగస్టు 8 నాటికి జిల్లాలో ఇప్పటివరకు నమోదైన సమీకృత వర్షపాతం లి657 మి.మీ.లిగా ఉంది. సాధారణంగా 557.4 మి.మీ. ఉండాల్సి ఉండగా, 18 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా చూస్తే బెల్లంపల్లిలో అత్యధికంగా 875.6 మి.మీ. వర్షపాతం నమోదై, సాధారణ వర్షపాతం కంటే 68 శాతం అధికంగా ఉంది. మందమర్రిలో 772.8 మి.మీ., కాసిపేటలో 760.7 మి.మీ., హాజీపూర్‌లో 717.7 మి.మీ., జన్నారంలో 678 మి.మీ. నమోదయ్యాయి. మంచిర్యాలలో ఇప్పటివరకు 803.5 మి.మీ. వర్షపాతం నమోదై సాధారణం కంటే 39 శాతం అధికంగా ఉంది. నస్పూర్‌లో 678.8 మి.మీ.తో 17 శాతం, జైపూర్‌లో 651.3 మి.మీ.తో 16 శాతం అధిక వర్షపాతం నమోదైంది. ఇదిలా ఉండగా దండేపల్లి మండలంలో మాత్రం 388.1 మి.మీ. వర్షపాతం మాత్రమే నమోదై, సాధారణ వర్షపాతంతో పోలిస్తే 30 శాతం లోటు ఉంది. భీమారంలో 536.9 మి.మీ.తో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలో ఒకవైపు భారీగా వర్షాలు కురుస్తుండగా, మరికొన్ని మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదవుతున్న పరిస్థితి నెలకొంది.

# ప్రజా సమస్యల పరిష్కార మార్గమే సీపీఐ పాదయాత్ర

**ప్రజల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం**

**సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి**

**బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్**




**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే సీపీఐ పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి, సీపీఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని భీమిని, కన్నెపల్లి మండలాల్లో చేపట్టిన ప్రజా పాదయాత్రలో భాగంగా శనివారం భీమిని మండల కేంద్రంలో రెండో రోజు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి వెంకటస్వామి, దాగం మల్లేష్ లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే పాదయాత్ర లక్ష్యమన్నారు. ప్రజల కోసం ప్రజలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగుతున్న ఈ పాదయాత్ర ప్రజల గొంతుకగా ప్రభుత్వానికి సమస్యలను వినిపించే పోరాట యాత్రగా కొనసాగుతుందని తెలిపారు. పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన, మద్దతు లభిస్తోందన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి పంటలకు రక్షణ కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం పని దినాలను పెంచడంతో పాటు కూలి రేట్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, మహిళల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికుల హక్కులను పరిరక్షించి ప్రజా రంగ సంస్థలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో ప్రజలను కలుస్తూ వారి సమస్యలను నమోదు చేసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు గుండా చంద్ర మాణిక్యం, రత్నం రాజం, బెల్లంపల్లి పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, శీలం చంద్రయ్య, దాసరి లక్ష్మి, కామెరా దుర్గయ్య, మీసాల సన్యాసి, బెడ్డల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెలవు నిబంధనలకు ప్రైవేట్ స్కూళ్ల తూట్లు!



**మంచిర్యాలప్రతినిధి ఆగస్టు 08(ప్రజాజ్యోతి)** విద్యాశాఖ నిబంధనలను బేఖాతరు చేస్తూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు రెండో శనివారం కూడా తరగతులు నిర్వహించడంపై తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవియూవి) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సెలవు దినంగా పాటించాల్సిన రోజున కూడా విద్యార్థుల ను పాఠశాలలకు రప్పించడంపై విద్యాశాఖ అధికా రులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈమేరకు తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ శనివారం ఒకఅప్రకటన విడుదల చేశారు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా రెండో శనివారం పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. "విద్యాశాఖ నిబంధనలు ఎవరి కోసం?" అని ప్రశ్నించిన శ్రీనివాస్.. అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా పాఠశాలలు నిర్వహించడం సరికాదన్నారు. విద్యార్థులకు సెలవు దినం ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు తమ స్వంత నిబంధనలతో వ్యవహరిస్తు న్నాయని ఆరోపించారు. జిల్లాలో రెండో శనివారం సెలవు పాటించని పాఠశాల లను విద్యాశాఖ అధికారులు గుర్తించి, వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని టివియువి డిమాండ్ చేసింది. కేవలం ఆదేశాలు జారీ చేయడంతో సరిపెట్టకుండా క్షేత్రస్థా యిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరింది. విద్యార్థులపై అదనపు ఒత్తిడి లేకుండా విద్యాశాఖ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని శ్రీనివాస్ పేర్కొన్నారు.

# శ్రీహర్ష కళాశాలలో బోనాల సందడి

**మంచిర్యాలరూరల్ ఆగష్టు08(ప్రజాజ్యోతి)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను మంచిర్యాల శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈవేడుకల్లో కళాశాల మహిళా అధ్యాపకులు నెత్తిన బోనాలు ఎత్తుకుని పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా తెలంగాణ పండుగలు, ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా బోనాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజ మాన్యం తెలిపింది. మైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాం క్షించారు. ఈసందర్భంగా కళాశాల ఛైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడు తూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం తమ లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రత్యేకతను



చాటిచెప్పే బోనాల పండుగ విశిష్టతను నేటితరం విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అరెల్లి అనిత, అధ్యాపకురాళ్లు మానస, శ్రావణి, దివ్య, అధ్యాపకులు చిరంజీవి, సమ్మయ్య, శ్రీనివాస్, రాజు, రమేష్‌తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం బోనాల సందడితో పండుగ వాతావరణాన్ని తలపించింది.

# అంగరంగ వైభవంగా శ్రీరామ హృదయ కలశ కార్యక్రమం

**మామడ లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు**
**మంగళహారవతులతో మేల తాళాలతో కలశాల ఊరేగింపు**
**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వికాస తరంగిణి ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల్లో 1008 ఆలయాల సందర్శన**



**మామడ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారా యణ చిన్న జీయర్ స్వామి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని (పుట్టినరోజు) రెండు తెలుగు రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో ఒక వెయ్యి ఎనిమిది ఆలయాలలో కలిశారాధన జరిపి ఆ కలశాలను స్పర్శించి ప్రతి భక్తులు కొద్ది అక్షతలు మేర బియ్యాన్ని అందులో సమర్పించి శ్రీరామ హృదయ కలశ స్పర్శతో సుఖశాంతు లు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలగాలని జీయర్ స్వామి రానున్న దీపావళి వరకు జరిగే పుట్టినరోజు కు భాగ్యనగరం



హైదరాబాదులోని శంషాబాద్ సమీపాన గల ముచ్చింతల్ రామానుజ ట్రస్ట్ కు చేరుతోందని వికాస తరంగిణి బాధ్యతలు తెలిపారు నిర్మల్ జిల్లా వికాస తరంగిణి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కలశాలు ఆయా దేవాలయాల్లోకి స్వాగతం పలికి దాంట్లో భాగంగా మామడ మండలం లోని పొన్కల్, మామడ మండలంలోని శ్రీ వెంకటేశ్వర మరియు మామడ స్వామి వారి ఆలయంలో మొదట కళాశాలకు పూజలు అర్చకుల తో నిర్వ హించగా మహిళలు మేళ తాళాలతో మంగళారతుల తో ఘనంగా కలశాలను ఎదుర్కొని ఆలయంలో తీర్థప్రసాదాలు స్వీకరించి తల అక్షంతల మేర బియ్యాన్ని కలశంలో వేసి కృతజ్ఞులయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా వికాస తరంగి సభ్యులు మరియు వివిధ గ్రామ సర్పంచుల తో పాటు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, యువకులు పాల్గొన్నారు.

# రైతుల విజ్ఞప్తిని మేరకు కడెం ప్రాజెక్టు నుంచి రేపు సాగునీటి విడుదల

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించిన ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు**





**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** కడెం ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని పంట పొలాలకు సాగునీరు అందించేందుకు రేపు కడెం ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయనున్నట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. నస్పూర్ సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కడెం ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో పంటల సాగుకు సాగునీటి లభ్యతపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడెం ప్రాజెక్టులో నీటి లభ్యత, ఆయకట్టు పరిస్థితులు, పంటల సాగు, రైతులకు సాగునీరు అందించే విధానంపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ, కడెం ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని పంట పొలాలకు సాగునీటిని విడుదల చేసే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఆదేశాలతో పాటు రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని రేపు కడెం ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల పరిధిలోని రైతులు పంటల సాగు చేపట్టాలని ఆయన కోరారు. రైతులు సాగు చేసే ప్రతి ఎకరాకు సాగునీరు అందే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కడెం ప్రాజెక్టు నుంచి విడుదలయ్యే నీటిని ఆయకట్టు ప్రాంతాలకు సక్రమంగా చేరేలా నీటి పంపిణీ వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు. నీటి వినియోగంలో రైతులు పొదుపు పాటించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా దృష్టి సారించాలని సూచించారు. సాగునీటి విడుదల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కడెం ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని రైతులకు పంటల సాగుకు వెసులుబాటు కల్పించడంతో పాటు, నీటిని సక్రమంగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్థాయి సంబంధిత అధికారులు, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.450 కోట్ల రుణాల ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం

## ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం.. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు సవాల్

## గూడెం, విశ్వనాథ ఆలయాల అభివృద్ధి పనులు శ్రావణమాసంలోగా ప్రారంభం







**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తనపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు తీవ్రంగా ఖండించారు. రూ.450 కోట్ల బ్యాంకు రుణాలకు సంబంధించి బీజేపీ చేస్తున్న ఆరోపణలపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. నాలుగు బ్యాంకుల వద్ద రూ.109 కోట్ల రుణం తీసుకుంటే ఇప్పటివరకు రూ.195 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో గణపయ్య చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని స్పష్టం చేశారు. రాజకీయంగా తనను ఎదుర్కొనే పరిస్థితి లేక బీఆర్ఎస్, బీజేపీలు తనపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్తిన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయంగా తనను ఎదుర్కొనలేక రెండు పార్టీలు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచు తానని అన్నారు. ప్రజాసేవ కోసం ఎలాంటి పరిస్థితులనైనా ఎదు ర్కొంటానని, పోరాడి అధిగమిస్తానని స్పష్టం చేశారు. మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

**శ్రావణమాసంలోగా ఆలయాల అభివృద్ధి పనులకు శ్రీకారం.......**

మంచిర్యాల నియోజకవర్గంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. దండేపల్లి మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం, మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయాల ఆధునీకరణ, పునర్నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఆలయాల పునర్నిర్మాణానికి సంబంధించిన నమూనాలు, అభివృద్ధి ప్రణాళికల వీడియోలను సమావేశంలో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి, పుష్కర ఘాట్ల నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిందని ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే శ్రావణమాసంలోగా పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. వచ్చే పుష్కరాల నాటికి గూడెం ఆలయ అభివృద్ధి పనులతో పాటు పుష్కర ఘాట్ల నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు .

**భక్తులకు అన్ని రకాల వసతులు........**

గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణంతో పాటు భక్తులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. పుష్కర ఘాట్ల నిర్మాణంతో పాటు బోటింగ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు .ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం వసతి సదుపాయాలు, పార్కింగ్ తదితర మౌలిక వసతులను కల్పించనున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో వసతి గృహాల నిర్మాణానికి కూడా ప్రాధాన్యం ఇస్తామని, అవసరమైన సౌకర్యాలతో వీఐపీ వసతి ఏర్పాట్లు కూడా చేయనున్నట్లు వివరించారు. అభివృద్ధి పూర్తయిన అనంతరం ఒకేసారి పెద్ద సంఖ్యలో భక్తులు సత్యనారాయణ వ్రతాలు నిర్వహించుకునేలా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

**రూ.11 కోట్లతో విశ్వనాథ ఆలయ ఆధునీకరణ.......**

మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయాన్ని కూడా సుమారు రూ.11 కోట్లతో ఆధునీకరించి వైభవంగా తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని చెప్పారు. ఆలయ అభివృద్ధి పనులను కేవలం సుందరీకరణకే పరిమితం చేయకుండా భక్తుల విశ్వాసాలు, ఆలయ సంప్రదాయాలు, ఆగమశాస్త్ర నిబంధనలకు అనుగుణంగా చేపడతామని స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి పనులను ఆగమశాస్త్ర పండితులు, అర్చకుల పర్యవేక్షణలో శాస్త్రబద్ధంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం, మంచిర్యాల విశ్వనాథ ఆలయాల రూపురేఖలు పూర్తిగా మారిపోయి భక్తులకు మరింత ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్‌లో కష్టపడే వారికి పెద్దపీట.......**

రాజకీయ అంశాలపై స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు.. తాను గత పదిహేనేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి ఎప్పటికీ పెద్దపీట వేస్తామని అన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గతంలో ఈ ప్రాంతాల్లో పర్యటించే సమయంలో తనకు సమాచారం ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని పరోక్షంగా వ్యాఖ్యానించారు. మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అంద రినీ కలుపుకొని ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజ ల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, ఆలయాల అభి వృద్ధి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారా యణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు, సర్పంచ్ నలి మెల రాజు, లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ మంగిలాల్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పన్నెండవ వేజ్ బోర్డు అమలులో జాప్యాన్ని నిరసిస్తూ ధర్నా

## ఆగస్టు 10న శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం వద్ద భారీ ధర్నా

## కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

## ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు



**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** పన్నెండవ వేజ్ బోర్డు ఒప్పందం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 10న దేశవ్యాప్తంగా బొగ్గుగనుల ప్రధాన కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, బొగ్గుగని కార్మికుల పన్నెండవ వేజ్ బోర్డు ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా బొగ్గుగనుల ప్రధాన కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 10వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు . శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, వివిధ విభాగాలకు చెందిన బొగ్గుగని కార్మికులు పెద్ద సంఖ్యలో ధర్నాకు హాజరై కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తమ ఐక్యతను చాటాలని జెట్టి శంకర్రావు కోరారు. పన్నెండవ వేజ్ బోర్డు ఒప్పందం అమలులో జరుగుతున్న జాప్యం వల్ల కార్మికులకు నష్టం జరుగుతోందని, ఒప్పందాన్ని ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీరాంపూర్ ఏరియా కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు, పిట్ కమిటీ నాయకులు, ఐఎన్‌టీయూసీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి భారీ సంఖ్యలో కార్మికులను ధర్నాకు తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గని, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు, వివిధ విభాగాల నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని కోరారు. పన్నెండవ వేజ్ బోర్డు అమలు కోసం, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం, కార్మిక ఐక్యతను చాటేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని, ఐఎన్‌టీయూసీ జెండా కింద ఐక్యంగా ముందుకు సాగి ఆగస్టు 10న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని జెట్టి శంకర్రావు పిలుపునిచ్చారు.

## నేడు ఖానాపూర్‌లో హిందూ యువ సమ్మేళనం

**సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం**



**ఖానాపూర్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి )** రాష్ట్రవ్యాప్తంగా హిందూ సమాజంలో ఆధ్యాత్మిక, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ ) ఖానాపూర్ ఖండ్ ఆధ్వర్యంలో హిందూ యువ సమ్మేళనం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమం ఆదివారం, 9న ఉదయం 10 గంటలకు సి.యం. రావు గార్డెన్స్, మస్కాపూర్ లో జరుగుతుందన్నారు హిందూ సమాజంలో ఐక్యత, దేశభక్తి, ధర్మంపై అవగాహన, యువతలో సామాజిక బాధ్యత వంటి అంశాలపై ఈ సమ్మేళనం ద్వారా చైతన్యం కల్పించనున్నారు. కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు హిందూ సమాజంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు."ధర్మం -- దేశం -- సమాజం కోసం యువత ఐక్యంగా ముందుకు సాగాలి" అనే సందేశంతో ఈ హిందూ యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఖానాపూర్ ఖండ హిందూ యువ సమ్మేళనం నిర్వాహకులుఅన్నారు

## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అధికారుల నిర్లక్ష్యం

**పట్టుబడిన వాహనాలే కాదు తప్పించుకున్న వాహనాలపైనా నిఘాపెట్టాలి**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి రాజేష్**



**ఖానాపూర్ ఆగస్టు 8( ప్రజా జ్యోతి )**పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంపై అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలనిసీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నిర్మల్ జిల్లా ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. ఇటీవల 23 క్వింటాళ్లకు పైగా పీడీఎస్ బియ్యం పట్టుబడిన నేపథ్యంలో అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాలు అధికారుల కళ్ల ముందే తిరుగుతున్నప్పుడు కొన్ని వాహనాలు మాత్రమే పట్టుబడటం, మరికొన్ని వాహనాలు ఎలా తప్పించుకుంటున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. పట్టుబడిన వాహనాలపై చర్యలు తీసుకోవడమే కాకుండా, తప్పించుకున్న వాహనాలను అధికారులు ఎందుకు పట్టుకోలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఖానాపూర్ పట్టణ, మండల పరిధిలో పీడీఎస్ బియ్యం కొనుగోలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టాలని కోరారు. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రాజేష్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్నతదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగు రైతుల భూముల్లో ట్రాక్టర్లు వాడరాదని అటవీ శాఖ అధికారుల హెచ్చరికలు

**ెనక్కు తీసుకోవాలంటూ,**

**సిపిఐ ఎంఎల్ ప్రజా పంత మాస్ లైన్**

**స్థానిక ఐబీ నుండి నిరసన ప్రదర్శన,**

**టైగర్ జోన్ ఎత్తివేయాలని డిమాండ**

**ఖానాపూర్ అటవీ శాఖ కార్యాలయం ముందు ధర్నా**



**ఖానాపూర్ ఆగస్టు 8( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో సిపిఐ ఎమ్మెల్యే ప్రజా పంత మాస్ లైన్ ఆధ్వర్యంలో పోడు రైతులు సాగు చేస్తున్న పోడు భూముల్లో ట్రాక్టర్లు డోజర్లు వాడరాదని పోడు రైతులకు ఫారెస్ట్ అధికారులు చేస్తున్న హెచ్చరికలు వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ శనివారం స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నుండి ఎన్టీఆర్ అశోక్ మీదుగా ఎఫ్ డి ఓ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి డి ఎఫ్ ఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు, సాగు రైతులపై ఫారెస్ట్ అధికారుల బెదిరింపులు ఆపాలని, దాడులు నిలిపివేయాలని, టైగర్ జోన్ పేరుతో ఆదివాసి ప్రజలను బెదిరించడం మానుకోవాలని డిమాండ్ చేశారు ఈరోజు సిపిఐ ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ దశాబ్దాలుగా అడవిని నమ్ముకుని భూమిని నమ్ముకుని పోడు వ్యవసాయాన్ని నమ్ముకుని సాగు చేస్తున్న వారిని బెదిరించడం అన్యాయమని పోడు భూముల్లో ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయం చేయడం మానుకోవాలని హెచ్చరిక చేయడం దుర్మార్గమని, ఫారెస్ట్ అధికారులు మారిన పరిస్థితిని అర్థం చేసుకోకుండా వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల్ని అర్థం చేసుకోకుండా యంత్రాల వాడకాన్ని అర్థం చేసుకోకుండా ప్రాచీన పద్ధతిలోనే వ్యవసాయం చేయమని మాట్లాడడం విడ్డూరంగా ఉందని, విమర్శించారు ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకోవాలని ట్రాక్టర్లను అనుమతించాలని డిమాండ్ చేశారు అలాగే ఇటీవల జరిగిన ఉడుంపూర్ ఘటనలో ఇందనపల్లి ఘటనలో, ఫారెస్ట్ అధికారులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు ప్రజలపై దాడులు ఆపాలని కోరారు. అలాగే మరోవైపు టైగర్ జోన్ పేరుతో ఆదివాసులను ఇతర పేదలను అడవిలోకి వెళ్లకుండా పుచిపుల ముట్టకుండా ఎక్కడికి అక్కడ నిరోధించడం సరికాదని ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కుతున్నారని అడవి నుండి ఆదివాసుల దూరం చేసే టైగర్ జోన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ఇట్టి విషయంలో అధికారులు స్పందించకుంటే రాబోయే కాలంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐకేయు ఎ స్ మండల నాయకులు జక్కుల రాజన్న, నూనె నర్సింగరావు, అడగట్ల శంకర్, అభి యాదవ్, పెందూరు మోహన్, మచ్చ మనోహర్, మచ్చ శ్రీనివాస్, పూసం లక్ష్మణ్ , జైతు, చిట్యాల ఎర్రన్న, కామెర రాజన్న, శేంబు, గోరె భాయ్, వర్మ, భూమేష్,శేఖర్, లాలు,దేవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ అధికారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ల పోస్టులు భర్తీ చేయరా




**ఖానాపూర్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ముఖ్యమైన ఎంపీ ఓ మండల పంచాయతీ అధికారి పోస్ట్ గత కొన్నాళ్లుగా ఖాళీగా ఉంది అలాగే మండల తాసిల్దార్ కార్యాలయంలో గ్రామీణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిర్దవర్ పోస్ట్ సైతం ఖాళీగా ఉండడంతో మండలంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మండల పంచాయతీ అధికారిగా ఉన్న రత్నాకర్ రావు ఎంపీడీవో పదోన్నతితో వేరే మండలంలో పనిచేస్తుండగా అప్పటినుండి ఇప్పటివరకు ఎంపీ ఓ పోస్టు ఖాళీగానే ఉంది మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్యంగా గ్రామపంచాయతీలోని గ్రామాలు సందర్శిస్తూ అక్కడి సమస్యల్ని అక్కడ పంచాయతీ కార్యదర్శుల పరిపాలనతో పాటు ఈ వర్షాకాలంలో పారిశుద్ధ పనులతో పాటు ఇతరత్రా అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉండేది. ప్రస్తుతం ఎంపీడీవో రాథోడ్ రాధా పనిచేస్తున్నప్పటికీ ఆమెకి ఎంపీవోగా బాధ్యతలు అప్పగించి నట్లు తెలిసింది అయితే మండలంలోని పరిపాలన విభాగంలో సతమతమవుతున్న ఎంపీడీవో రాదో అందులో మహిళకు అదనపు బాధ్యత అప్పగించడం సరి కాదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు అదేవిధంగా పాత తాలూకా కేంద్రమైన మండల రెవెన్యూ తాసిల్ కార్యాలయంలో గ్రామాల గిర్దవర్ సెలవు తీసుకోవడం ఇటీవలనే ఆయన విధుల్లో చేరకపోవడంతో జిల్లా కేంద్రానికి సరెండర్ చేసినట్టు తెలిసింది అయితే గత ఆరు నెలలుగా గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిర్దవర్ లేకపోవడంతో ఉన్న ఒక్క ఆర్ ఐ (పట్టణ గిర్దవర్ ) మున్సిపాలిటీ కేంద్రమైన పట్టణంలోని ధ్రువపత్రాలు కులం ఆదాయం నివాసంతో పాటు ఇతరత్రా బర్త్ డెత్ డిపెండెంట్ సర్టిఫికెట్లకే సరిపోగా, అదనంగా గ్రామాల్లోని భారం కూడా ఆయనపై పడడంతో సరైన సమయంలో సర్టిఫికెట్లు అందడం లేదని విద్యార్థులు విద్యావంతులు రైతులు తదితరులు ఆరోపిస్తున్నారు పరిపాలన పరంగా ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ లో గల ఎంపిఓ పోస్టు తో పాటు తహసిల్ (రెవెన్యూ ) కార్యాలయంలో గల విలేజ్ గిర్దవర్ పోస్ట్ ను వెంటనే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తో పాటు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను కోరుతున్నారు

# పండుగ సాయన్న జయంతి సందర్భంగా విగ్రహ భూమిపూజ

**సారంగాపూర్, ఆగస్టు 8:** ప్రజా జ్యోతి మండల కేంద్రంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న చేతుల మీదుగా పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో టీఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. 19వ శతాబ్దంలో భూస్వామ్య పాలకులను ఎదిరించి అణగారిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అండగా నిలిచిన యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చదువు కున్న యువత నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు



రామగిరి రవీందర్, కల్లూరు సుధాకర్,వార్డ్ సభ్యులు దొడ నర్సయ్య పిల్లి సంతోష్,సారంగాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు సైదు చందు, దొడ భోజన్న,పాతల గంగాధర్,సైదు నారాయణ, దొడ నరేష్, దొడ రమేష్, కన్నెం శేఖర్, దొడ దినేష్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత సామాజిక భద్రత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

**అర్హులైన వారు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి**

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):**చేయూత సామాజిక భద్రత పింఛన్లకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన వారు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, సికిల్ సెల్ బాధితులు, తలసేమియా, హీమోఫీలియా బాధితులు, బీడీ కార్మికులు, బీడీ టేకేదారులు, బోదకాలు బాధితులు, దయాలసిస్ రోగులు, చేనేత కార్మికులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా పుస్తకం, కుల ధ్రువీకరణ పత్రం, యు.డి.ఐ.డి. లేదా సదరం ధ్రువీకరణ పత్రాలను జత చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.

# విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం.. ప్రభుత్వ పాఠశాలకు లక్ష రూపాయల విరాళం

**అదిలాబాద్ టౌన్,ఆగస్టు 8** ( ప్రజా జ్యోతి )బేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాభివృద్ధికి చేయూతనిస్తూ హైదరాబాద్ వాస్తవ్యులు, మాజీ మంత్రి వర్యులు జోగు రామన్న మిత్రులు రాచర్ల రవి గౌడ్ పటేల్ తన తల్లిదండ్రులు స్వర్గీయ రాచర్ల లక్ష్మయ్య పటేల్ బాలమణి గారి జ్ఞాపకార్థం బేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం జోగు రామన్న గారి చేతుల మీదుగా రూ. 1,00,000/- విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ జోగు రామన్న మాట్లాడుతూ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యా సంస్థకు విరాళం అందించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. విద్య కోసం చేసే ప్రతి సహాయం భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ఇన్‌చార్జి




ప్రధానోపాధ్యాయులు కొమ్ము కృష్ణ కుమార్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి అందించిన ఈ విరాళం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యాభివృద్ధికి సహకరించిన శ్రీ రాచర్ల రవి గౌడ్ పటేల్ గారికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్ , గ్రామ సర్పంచ్ దేవన్న, మాజీ జెడ్పిటిసి సతీష్ కుమార్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు కళ్లెం ప్రమోద్ రెడ్డి , మాజీ సర్పంచ్ తేజరావు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎమ్మెల్యేబొజ్జుని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీఓ చౌహాన్ నిహారిక



**ఖానాపూర్ ఆగస్టు 8** (ప్రజా జ్యోతి )ఉట్నూర్ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ టీటీడీఓ చౌహాన్ నిహారిక ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్న తికి అమలు చేస్తున్న పథకాలను,అమలు చేస్తూ,గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సౌకర్యాలను నిత్యం పర్యవేక్షించాలని బొజ్జు పటేల్ ఆదేశించారు

## ఎక్సైజ్ శాఖ,పోలీస్ శాఖల గుడుంబాపై దాడులు

**6గురు పై కేసులు 3 అరెస్ట్**





**ఖానాపూర్ ఆగస్టు 8**( ప్రజా జ్యోతి ) అదిలాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి, నిర్మల్ ఆదేశాల మేరకు గుడుంబా నివారణలో ఖానాపూర్ మండలం లోని కొమ్ము తండా, రంగంపేట తండా, సత్తన్‌పల్లి, గోసన్‌పల్లి, యెర్వ చింతల్, బీర్ నంది , కోలంగుట్ట, సోమరిపేట, పాత ఎల్లాపూర్ గ్రామాల్లో ఎక్సైజ్--పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 6 కేసులు నమోదు చేసి, 3రుని అరెస్టు చేసి, 13 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకు న్నారు. అలాగే గుడుంబా తయారీకి సిద్ధంగా ఉన్న 1,000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.ఖానాపూర్ మండలాన్ని గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో దాడులు నిరంతరం కొనసాగుతాయని ఎక్సైజ్ సీఐ రంగస్వామి తెలిపారు. నల్లబెల్లం అక్రమ రవాణా, గుడుంబా తయారీ, విక్రయాలు, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ దాడుల్లో ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ అక్బర్ హుస్సేన్, ఎస్ఐ వసంతరావు, ఎస్ఐ సింధు, ఎక్సైజ్ ఖానాపూర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు







**ఇచ్చోడ ఆగస్టు 08,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నల్లధర్మన్న మాట్లాడుతూ విద్యార్థులు సంప్రదాయాలను పెద్దపిండించేలా తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా పోతురాజుల వేషధారణ ఆకట్టుకుందన్నారు. ప్రత్యేకంగా బోనం వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, ప్రశాంత్, మాధవ్, అనిత, సువర్ణ, లత, అన్నపూర్ణ, కృష్ణవేణి, వందన, పౌజియ, తేజస్విని, కవిత, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**ఆసిఫాబాద్, ఆగస్టు 8 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రాజంపేట గ్రామపంచాయతీలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బుర్స పోచయ్య ఆధ్వర్యంలో మ్యాక్సివిజన్ కంటి ఆస్పత్రి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య బృందం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించింది. కంటి సమస్యలు ఉన్న వారికి అవసరమైన వైద్య సలహాలు అందించారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని వైద్య బృందం వెల్లడించింది. దీంతో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి లక్ష్మి, వార్డు సభ్యులు బొట్టుపెల్లి లావణ్య, నాన్నయ్య, పంచాయతీ కార్యదర్శి జె. సాయికృష్ణ, పంచాయతీ సిబ్బంది సంతోష్, పోషణ కేంద్రం సిబ్బంది, వైద్య బృందం పాల్గొన్నారు. బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు బొట్టుపెల్లి ప్రశాంత్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# సేంద్రియ పద్ధతిలో వివిధ రకాల పుచ్చకాయల సాగు. రైతు పోతారెడ్డి ఆదర్శం





**సారంగాపూర్, ఆగస్టు 08,ప్రజా జ్యోతి** కౌట్ల(బి )గ్రామానికి చెందిన రైతు అట్ల పోతారెడ్డి సేంద్రియ వ్యవసాయంలో వినూత్న పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నారు. వ్యవసాయంలో స్వయంగా పలు మెలకువలను నేర్చుకుని, కాలానుగుణంగా ఏ పంట సాగు చేయాలి, ఎలాంటి వంగడాలను ఎంపిక చేసుకోవాలనే విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.మొక్కజొన్న, జొన్న, పత్తి, పసుపు, నువ్వులు వంటి వాణిజ్య పంటల్లో నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంతో పాటు పంట కోత వరకు తగిన సస్యరక్షణ చర్యలు చేపడుతూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. అంతేకాకుండా సేంద్రియ వ్యవసాయంపై పరిసర గ్రామాల రైతుల్లో అవగాహన కల్పిస్తూ వారిని కూడా ఈ విధానం వైపు ప్రోత్సహిస్తున్నారు.

**మామిడి తోటలో అంతరపంటగా పుచ్చకాయల సాగు**

కాలానికి అనుగుణంగా తన మామిడి తోటలో అంతరపంటగా వివిధ రకాల పుచ్చకాయలను సాగు చేసి పోతారెడ్డి మంచి ఫలితాలు సాధించారు. కేవలం రెండున్నర ఎకరాల్లో పుచ్చకాయలను అంతరపంటగా సాగు చేసి సుమారు రూ.4 లక్షల ఆదాయం పొందినట్లు ఆయన తెలిపారు. సేంద్రియ పద్ధతుల్లో పంటల సాగుతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని నిరూపిస్తూ రైతు అట్ల పోతారెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## వివేక్ పాఠశాల లో ఘనంగా బోనాల వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8, ( ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్‌లో గల వివేక్ హైస్కూల్‌లో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బోనాలు, పోతురాజుల వేషధారణతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవీదాస్ మాట్లాడుతు తెలంగాణ పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంలో పాఠశాలల పాత్ర కీలకమని తెలిపారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగ్రత్ రమేష్, ఇన్‌చార్జ్ గంగామణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

## రైతు.. కూలీ.. కార్మికులంతా కదలాలి!

**ఆగస్టు 10న జైల్‌భరో విజయవంతం చేయాలి**



**ఆసిఫాబాద్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు సంఘం జిల్లా ఇన్‌చార్జి దుర్గం దినకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం రెబ్బెన మండలం రాంపూర్ గ్రామం వద్ద జైల్‌భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక నియమావళులుగా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను బలహీనపరుస్తోందని విమర్శించారు. కొత్త నిబంధనలు అమలైతే ఎనిమిది గంటల పనిదినం స్థానంలో 12 గంటల పని విధానం వచ్చే ప్రమాదం ఉందన్నారు. కనీస వేతనాల హక్కు బలహీనపడటంతో పాటు కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కుకు భంగం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.నాలుగు కార్మిక నియమావళులను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన, మున్సిపల్, సింగరేణి తదితర రంగాల కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జైల్‌భరోను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చాపిడి పురుషోత్తం, గజానంద్, వంశీ, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## సమయానికి వర్షాలు కురవడంతో పనుల్లో బిజీగా రైతులు



దిలావర్ పూర్ , ఆగస్టు 8,( ప్రజాజ్యోతి ).తెలంగాణ మరియు ఇతర ప్రాంతాలలో కురుస్తున్న మంచి వర్షాల కారణంగా సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. చెరువులు, కుంటల్లోకి నీరు చేరడంతో రైతులు వరి, ఇతర ఖరీఫ్ పంటల సాగు పనుల్లో బిజీగా ఉన్నారు.మంచి వర్షాల వల్ల నేలల్లో తగినంత తేమ అంది వరి, పత్తి, అపరాలు, నూనె గింజల పంటల సాగు ఊపందుకుంది. రైతుల్లో ఉత్సాహం సమయానికి వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనులను వేగంగా పూర్తి చేస్తున్నారు.నీటి వనరులు ప్రాజెక్టులు, జలాశయాలు, చెరువులకు వరద నీరు చేరడంతో సాగునీటికి ఎలాంటి ఢోకా లేకుండా పోయింది.

## సెప్టెంబర్ 8న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి



రామకృష్ణాపూర్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి): మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలపై పోరాటాన్ని బలోపేతం చేసేందుకు కళాశాలల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు మరాపెల్లి సాయికుమార్ మాదిగ, రేణిగుంట్ల సాయి అఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమితి జిల్లా అధ్యక్షుడిగా రామిడి కుమార్



రామకృష్ణాపూర్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి): రామకృష్ణాపూర్‌కు చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు రామిడి కుమార్‌ను తెలంగాణ ఉద్యమ కారుల సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు తొడేటి శంకర్ గౌడ్ శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామిడి కుమార్ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ...

కుందారం పోశెట్టి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్న మాజీ మంత్రి అల్లోల్ల



సోన్, ఆగస్టు 08(ప్రజా జ్యోతి): మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుందారం పోశెట్టి విశ్రాంత ఉపాధ్యాయుడు... కుటుంబ సభ్యులను శనివారం మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బన్న పెల్లి పిఎసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ తోట సాయన్న, సిద్దుల కుంట సర్పంచ్ సతీష్ రెడ్డి, కేశెట్టి మల్లయ్య కుస్తాపురం రాజలింగు, మూడపల్లి చిన్నయ్య నర్సింగ్ రావు ,కేశెట్టి ఆశన్న, పోతుగంటి రాజేందర్, బోప్పారం, పాక్ పట్ల గ్రామ మాజీ సర్పంచ్ లు వెంకయా గారి శ్రీనివాస్ రెడ్డి,ఎల్చల్ గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ బియ్యం అందాలి!

షాపు నంబర్ 4ను పరిశీలించిన ఉపసర్పంచ్



ఆసిఫాబాద్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి తెలంగాణ ప్రభుత్వం మూడు నెలలకు సంబంధించిన బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఖమన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లాహు కుమార్ పరిశీలించారు. గ్రామంలోని షాపు నంబర్ 4ను సందర్శించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ లాహు కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న బియ్యం సక్రమంగా అందేలా చూడాలని డీలర్ యశ్వంత్‌రావును కోరారు. బియ్యం పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీలో పారదర్శకత పాటిస్తూ, అర్హులందరికీ సకాలంలో బియ్యం అందేలా చూడాలని డీలర్‌కు సూచించారు. కార్యక్రమంలో రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల నీటిని వినియోగిస్తాం





ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 8 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ జిల్లాలోని ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాజెక్టుల నీటిమట్టం, సాగునీటి లభ్యత, పంటల సాగు, పంట మార్పిడి విధానాలు తదితర అంశాలపై నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశం అనంతరం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు అవసరమైన మేరకు వర్షపాతం నమోదైనప్పటికీ, కొన్ని మండలాల్లో సుమారు 20 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు కార్యాచరణతో సాగునీటి నిర్వహణ చేపడుతున్నామని చెప్పారు.ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని భవిష్యత్తు అవసరాలు, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వినియోగిస్తామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) ద్వారా జిల్లాలో సుమారు 35 వేల ఎకరాలకు, కడెం ప్రాజెక్టు ద్వారా 6 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు.గ్రామసభల ద్వారా ప్రస్తుత పరిస్థితులను రైతులకు వివరించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంకా స్వల్పకాలిక పంటలు సాగు చేసుకునేందుకు సమయం ఉన్నందున రైతులు కంది వంటి ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. కంది సాగు రైతులకు లాభదాయకమని పేర్కొంటూ, ఈ ఏడాది జిల్లాలో కంది సాగు విస్తీర్ణాన్ని 6 వేల ఎకరాల నుంచి 10 వేల ఎకరాలకు పెంచినట్లు వెల్లడించారు.వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాల లభ్యత తగ్గి బోరు బావులపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడి విధానాలను అనుసరించడం ద్వారా నీటి వినియోగం తగ్గడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోందని, ఇప్పటివరకు 2,500 ఎకరాలకు సంబంధించి రైతులు డీడీలు సమర్పించినట్లు తెలిపారు. తెలంగాణ జలసిరి పథకం కింద భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది 2,026 ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 3,000 వరకు ఫామ్ పాండ్ల నిర్మాణానికి రైతులు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.అంతకుముందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశంలో ప్రాజెక్టుల నీటిమట్టం, సాగునీటి నిర్వహణ, భవిష్యత్తు అవసరాలు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై కలెక్టర్ చర్చించారు.ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, నీటిపారుదల శాఖ ఎస్ఈ రాజేంద్ర ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోటు వర్షాలతో ప్రత్యామ్నాయ పంటలపై సూచనలు



**దిలావర్ పూర్ , ఆగస్టు 8,( ప్రజాజ్యోతి ).** ఈరోజు దిలావర్పూర్ మాడేగాం మాయాపూర్ సిర్గాపూర్ బన్సపల్లి కాల్వ మరియు కాల్వ తాండా ఆయా గ్రామాలలో ఎలినో ప్రభావం వల్ల జరగబోయే నష్టాల గురించి వ్యవసాయ అధికారులు రైతులకు వివరించడం జరిగింది. సూపర్ ఎల్లినో ప్రభావంతో ఆగస్టు 15 తారీకు నుంచి ఆశించినటువంటి వర్షాలు లేవని ఐఎండి శాఖ వారు తెలియజేయడం మూలంగా ఈరోజు వ్యవసాయ ఉద్యానవన నీటిపారుదల మరియు పంచాయతీరాజ్ శాఖల సంయుక్తంగా సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి ఖచ్చితమైనటువంటి నీటి వనరులు ఉంటే తప్ప వరి తక్కువ చేసుకోవాలని ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు విత్తుకోవాలని, ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పంట విస్తీర్ణాన్ని రెట్టింపు చేయాలని అలాగే ఈనెల 13వ తారీకు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోతున్న" ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్' యాప్ పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గౌరవ సర్పంచులు, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు తేజస్విని జైపాల్ శ్రీనివాస్ గౌడ్ ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు హాజరు కావడం జరిగింది

## పండుగ సాయన్న జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ



**సారంగాపూర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న, వార్డు సభ్యులు పెద్దమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ దొడ నర్సయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టీపీసీసీ, ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాటకారి సాయన్న మాట్లాడుతూ.. 19వ శతాబ్దంలో భూస్వామ్య పాలకులను ఎదిరించి, అణగారిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అండగా నిలిచిన యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చదువుకున్న యువత నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, కల్లూరు సుధాకర్, వార్డు సభ్యులు పిల్లి సంతోష్, సారంగాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు సైదు చందు, దొడ భోజన్న, పాతల గంగాధర్, సైదు నారాయణ, దొడ నరేష్, దొడ రమేష్, కన్నెం శేఖర్, దొడ దినేష్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెప్రాల లో మద్యంపై సమరం

**మద్యం నిషేధం పై గ్రామస్తుల తీర్మానం**



**అదిలాబాద్ టౌన్, ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి )** బేల మండలం చెప్రాల గ్రామంలో శనివారం మద్యం నిషేధం పై సర్పంచ్ మెస్రం దౌలత్, ఉప సర్పంచ్ ట్రాక్రె సాగర్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలో పూర్తిగా మద్యం పై తీర్మానం చేశారు. తీర్మానంలో గ్రామ పెద్దల సంతకాలు సేకరించారు. ఉప సర్పంచ్ ట్రాక్రె సాగర్ మాట్లాడుతూ గ్రామంలో మద్యం విక్రయించడం వల్ల యువత ఎక్కువగా మద్యానికి బానిసై, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. అందువల్ల గ్రామ పెద్దల సమక్షంలో మేమందరం ఆలోచించి మన గ్రామాన్ని మద్యపాన నిషేధ గ్రామంగా మార్చి ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని అందరం కోరుకున్నాశీ. ఈరోజు నుంచి గ్రామంలో మద్యం నిషేధం పై అందరూ కట్టుబడి ఉన్నాం. మన గ్రామాన్ని బేల మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హేమంత్ పటేల్ గెడం సూర్యభాన్, మెస్రం శ్రీకాంత్ ,దోటే ఆకాష్ శాలిక్ నాకతే మహిళలు లక్ష్మీ,పంచాపుల, యశోద, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# సూర్జాపూర్లో శ్రీరామ హృదయ కలశ ప్రత్యేక పూజలు

**ఖానాపూర్ ఆగస్టు 8( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని సుర్జపూర్ లో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీరామ హృదయం కార్యక్రమంలో భాగంగా శ్రీరామ హృదయ కలశాన్ని ఆదివారం సుర్జాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయానికి వికాస తరంగిణి వాళ్ళు తీసుకొచ్చారు. గ్రామభక్తులు భజనలతో కలశానికి ఆలయ అర్చకులు అనీష్ ఆచార్య పూజతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సుర్జాపూర్ సర్పంచ్ బక్కశెట్టి వెంకట్రాములు, మేడంపల్లి సర్పంచ్ రాజు నాయక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకాగౌడ్, ఆలయ అధ్యక్షుడు తునికి మహేందర్, నాయకులు ఏలేటి నర్సింహారెడ్డి,




గాజుల గంగన్న, అనుప హరీష్, తునికి రవి, అల్లకొండ మల్లేష్‌తో పాటు భజన భక్త బృందం, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కడెం ప్రాజెక్టు,ఖానాపూర్ సదర్ మాట్ కెనాల్ నీటి విడుదల



**ఖానాపూర్ ఆగస్టు 8( ప్రజా జ్యోతి )**ఖానాపూర్ నియోజక మార్గంలో గల కడెం ప్రాజెక్టు తో పాటు ఖానాపూర్ మండలంలోని సదర్ మాట్ కెనాల్ నీటి విడుదలను స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ చే నేడు ఆదివారం ఉదయం 10:30 గంటలకు కడెం ప్రాజెక్టు నుండి మధ్యాహ్నం 12 గంటలకు సదర్ మాట్ కాలువలకు నీటిని విడుదల చేస్తారని ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేల భూషణ్ అన్నారు స్థానిక ఎమ్మెల్యే ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలోని రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని సాగునీటికి అనుగుణంగా పంటలను ప్రణాళిక బద్ధంగా వేసుకోవాలని కోరారు అదేవిధంగా నీటిని పొదుపుగా వినియోగిస్తూ అధికారుల సూచనలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల పట్టణ అధ్యక్షులతో పాటు పిఎసిఎస్ చైర్మన్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దోమల నివారణకు చర్యలు




**బోథ్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని పలు కాలనీలలో యాంటీ లార్వా స్ప్రేయింగ్ దోమల నివారణకు ప్రత్యేక చర్యలు బోథ్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టినట్లుగా ఈవో అశోక్ జాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వృద్ధి చెందకుండా పారిశుద్ధ కార్మికుల చేత వివిధ వార్డులలో దోమల మందు పిచికారి చేయించినట్లుగా పేర్కొన్నారు. అలాగే వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులకు దూరంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా దోమలను అరికట్టవచ్చని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. దోమలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిజిటిడబ్ల్యూఆర్జెసి గర్ల్స్ కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు



**నేరడిగొండ ఆగస్టు 08( ప్రజాజ్యోతి):** స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ నివాస మహిళా జూనియర్ కళాశాల టీజీ టీ డబ్ల్యూ ఆర్ జె సి – గర్ల్స్, బుగ్గారంలో బోనాల పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు విశేష సంఖ్యలో పాల్గొని సంతోషంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. కళాశాల ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో, విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కోలాటాలతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం నాన్-టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడానికే ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి బండి సదానందం..



**మందమర్రి, ఆగస్టు 08 ( ప్రజాజ్యోతి ):** జిల్లాలోని యాదవులను సంఘటితం చేసి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బండి సదానందం తెలిపారు. శనివారం పట్టణ స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బండి సదానందం మాట్లాడారు. అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు యశ్వంత్ ఆదేశాల మేరకు త్వరలో జిల్లాలోని మండల, మున్సిపల్, కార్పొరేషన్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఏర్పడి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా సీనియర్లు, యువతను కలుపుకొని కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల నుంచి యాదవులను సమీకరించి భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పై సభలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. యాదవ సంఘానికి భవనం ఏర్పాటు చేయడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ సహకారం తీసుకుంటామని సదానందం తెలిపారు. యాదవ సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా.. కాంగ్రెస్!

కష్టపడిన వారికి పదవుల్లో ప్రాధాన్యం: సుగుణక్క



**ఆసిఫాబాద్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి కాంగ్రెస్‌లో సంస్థాగత పునర్వ్యవస్థీకరణకు తెరలేచింది. గ్రామం నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం వాంకిడి మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నిక కోసం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గుర్నులే మెంగజీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలను విస్మరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా పార్టీ సంస్థాగత వ్యవస్థను క్షేత్రస్థాయిలో పటిష్టం చేస్తున్నామని తెలిపారు. గ్రామాలు, బూత్‌ల వారీగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసి కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పదవి కోసం కాదు.. పార్టీ కోసం పనిచేసే కేడర్ కావాలి అన్న ధోరణితో ముందుకు సాగాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు సంస్థాగత పదవుల్లో తగిన ప్రాధాన్యం కల్పించేలా చర్యలు కొనసాగుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలోని ప్రజలకు చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నాయకులు ముందుండాలని పిలుపునిచ్చారు. గ్రామం.. బూత్.. మండలం---ప్రతి స్థాయిలో పార్టీకి బలమైన వ్యవస్థ ఉంటేనే కాంగ్రెస్ మరింత శక్తిమంతంగా ఎదుగుతుందని సుగుణక్క పేర్కొన్నారు. వాంకిడి మండలంలో పార్టీని పటిష్టం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు విభేదాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, ఉపాధ్యక్షులు సెల్వెట్కార్ పెంటు, సామెల రమేష్, కొడప మారుతీ, జనరల్ సెక్రటరీ సిండే హనుమంతు, వర్కింగ్ ప్రెసిడెంట్ డీకొండా మహేష్, జాయింట్ సెక్రటరీ కొట్రంగి మెంగాజి, బీసీ సెల్ నాయకులు వాడే పాండురంగ, వడ్లూరి లింగమూర్తి, ఉప్పురె ధర్ము, కొలె సాధశివ్, కొట్రంగె విజయ్, పందిర్ల గుండయ్య, జాడే సోమ, మండోకర్ మల్లయ్య, సిడం అనిగా, గానా కిషన్, ఎస్సీ సెల్ నాయకుడు చూనర్కర్ శివాజీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణ, సర్పంచ్ కృష్ణాజి, ఉపసర్పంచ్ దీపక్ ఉప సర్పంచ్ భీం రావు ముండే, దాదాజీ, దస్వర్కర్ కమలేష్, జాడే ప్రభాకర్ సోషల్ మీడియా మండల్ కన్వీనర్స్ ఆర్ రామారావు జాడి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రసాద్ ని కలిసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ నియోజకవర్గంలోని సుమారు 60 ఆలయాల అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులు మంజూరు చేయాలి

చారిత్రక ఆలయాల పరిరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించాలి ఆదిలాబాద్‌లో శ్రీనివాస కళ్యాణం నిర్వహించాలని టీటీడీకి అభ్యర్థన





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 8, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ తిరుమలలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రసాద్ నిశనివారం మర్యాదపూర్వకంగా కలిసి, ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి, చారిత్రక దేవాలయాల పరిరక్షణ కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్ నియోజకవర్గంలోని సుమా రు 60 ఆలయాల అభివృద్ధి కోసం దాదాపు రూ.14 కోట్ల నిధులను టీటీడీ ద్వారా మంజూరు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని అనేక పురాతన ఆలయాలు సరైన అభివృద్ధి, మౌలిక వ సతుల కోసం ఎదురుచూ స్తున్నాయని, వాటి అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మికత తో పాటు స్థానిక వారసత్వాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక చా రిత్రక, వారసత్వ ప్రాధాన్యత కలిగిన ఆలయాల పరిర క్షణకు ప్రత్యేక గ్రాంట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా సదల్ పూర్, బేలా మండలంలోని భైరమదేవ్ ఆలయానికిరూ. 2 కోట్లు, కోటిలింగాల ఆలయానికి రూ. 2 కోట్లు బంగా రిగూడలోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి రూ. 2 కోట్లు, సాంగి డి, బేలా శివాలయానికి రూ – 2 కోట్లు చొప్పున ప్ర త్యేక నిధులు కేటాయించి, ఆలయాల పునరుద్ధరణ, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబా ద్‌లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. దీనివల్ల ఆదిలాబాద్ ప్రజలకు శ్రీవారి వైభవాన్ని ప్రత్యక్షంగా అనుభ వించే అవకాశం లభిస్తుంద ని తెలిపారు. ఎమ్మెల్యే చేసిన అభ్యర్థనలను టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రసాద్ సాను కూలంగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ ని టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రసాద్ శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి, చారి త్రక దేవాలయాల పరిరక్ష ణకు అవసరమైన నిధులు సాధించేందుకు ప్రభుత్వం టీటీడీతో నిరంతరం సమన్వయం చేస్తామ ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

## బద్లావ్ జరూరీ హై పాదయాత్ర



**రామకృష్ణాపూర్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతున్న మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన "బద్లావ్ జరూరీ హై" కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో మూడో రోజు పాదయాత్ర నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు నగర్ నుంచి ప్రారంభ మైన పాదయాత్ర పలు కాలనీల మీదుగా సీపీఐ కార్యాలయం వరకు కొనసాగింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్మణ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇప్పకాయల లింగయ్య, మిట్టపల్లి పౌలు, మనం సత్యం, భీమనాధుని సుదర్శన్, కొడగాని సాంబయ్య, మామిడి గోపి, నక్క వెంకటస్వామి, కెమెరా దుర్గారాజు, బండారి రాజేశం, తాళ్లపల్లి వీరయ్య, హరే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అవసరాలను బట్టి నీటి వినియోగం జరగాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 8 ,( ప్రజాజ్యోతి ).**రైతుల పంటల అవసరాలను, ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా నీటి వినియోగం చేపట్టాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం ఆయన లక్ష్మణచందా మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఉన్న చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులోని నీటి మట్టం, గ్రామంలోని వ్యవసాయ సాగు నీటి అవసరాలను బేరీజు వేసుకొని నీటిని విడుదల చేయాలని సూచించారు. ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీరు అందేలా, వృథా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం చెరువు తూము పరిస్థితిని, కట్ట దృఢత్వాన్ని అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడే ఉన్న స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి, చెరువు కింద సాగవుతున్న పంటల రకాలు, మొత్తం ఆయకట్టు విస్తీర్ణం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా హనుమంతు

**రెండోసారి అవకాశం.. కార్యకర్తల హర్షం**



**ఆసిఫాబాద్ ఆగష్టు 8 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల ప్రధాన కార్యదర్శిగా సెండే హనుమంతు రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం ప్రకటించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతోపాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. తనకు మరోసారి బాధ్యతలు అప్పగించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు సెండే హనుమంతు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. హనుమంతు నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా అవసరాలకు పెద్దపీట.. జంబుల్ధారిలో కమ్యూనిటీ షెడ్

**భూమిపూజ చేసిన సర్పంచ్ కుమ్రం పవన్, ఉప సర్పంచ్ విట్టల్**



**ఆసిఫాబాద్ ఆగష్టు 8 ప్రజా జ్యోతి** గ్రామ ప్రజల అవసరాలకు పెద్దపీట వేస్తూ వాంకిడి మండలం లోని జంబుల్ధారిపంచాయతీ పరిధిలో కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సర్పంచ్ కుమ్రం పవన్ ఆధ్వర్యంలో షెడ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ప్రత్యేకంగా స్థలం అందుబాటులో లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్న పాత పాఠశాల భవనాన్ని తొలగించి, అదే స్థలంలో నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామానికి నడిబొడ్డున షెడ్ నిర్మాణం జరగడంతో ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంటుందని సర్పంచ్ పవన్, ఉప సర్పంచ్ విట్టల్ తెలిపారు. వివాహాలు, సంప్రదాయ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు గ్రామసభలు, సమావేశాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. షెడ్ నిర్మాణంతో గ్రామ ప్రజలకు సౌకర్యం కలగడంతో పాటు అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పటేల్ పండు, బాలకిషన్, మధుకర్, వాసుదేవ్, గంగారం, వెంకీ, బొజ్జు, సత్యమ్మ, మొగిలి, సంజు, రమేష్, శంకర్, కల్యంత్‌రావు తదితరులు పాల్గొన్నారు

# ఛాత్రోన్ కీ గూంజ్' ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్








**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 8, (ప్రజా జ్యోతి )** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పై 'ఛాత్రోన్ కీ గూంజ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దేశంలో ప్రశ్నాపత్రాల లీకేజీలు, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలలో జరుగుతున్న జాప్యం, నిరుద్యోగం,విద్యావ్యవస్థలోని లోపాలపై విద్యార్థులతో నేరుగా చర్చించడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ ఈ పర్యటనలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే శనివారం ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో నిర్వహించిన 'ఛాత్రోన్‌కీ గూంజ్' కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎల్ ఈ డీ స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాద వ్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ (బి జెపి) మోడీ ప్రభుత్వం చేత గాని తనం వల్ల నీట్ నీట్' వంటి కీలక పరీక్షల లీకేజీలు జరుగుతున్నాయి అని, విద్యార్థుల భవిష్యత్తుతో చెల గాటమాడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. మోడీ పాలనలో పేపర్ లీకేజీలు పరిపాటిగా మారాయని, యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమై దేశ యువత భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ తో పాటు మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చర ణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శాంతన్ రావు, బోథ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, ఆదిలాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాహిద్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపల్లి శ్రీధర్, బోథ్ నియో జకవర్గ యూత్ కాంగ్రెస్ ఉ పాధ్యక్షులు గుడాల అనిష్ కుమార్, జిల్లా యూత్ కాం గ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కపిల్, ఇతర యూత్ కాంగ్రెస్ నా యకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితాన్ని కళ్లకు కట్టిన 'సంఘం శరణం గచ్ఛామి'






ఆద్యంతం ఆకట్టుకున్న అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ నాటిక

**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజా జ్యోతి):** రాజ్యాంగ నిర్మాత, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన ఆశయాలు, సామాజిక సమానత్వం కోసం సాగించిన పోరాటాన్ని ప్రతిబింబిస్తూ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'సంఘం శరణం గచ్ఛామి' నాటకం ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. సింగరేణి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నస్పూర్ సీఈఆర్ క్లబ్ ప్రాంగణంలోని గోదావరి ఫంక్షన్ హాల్‌లో ఈ నాటికను ప్రదర్శించారు. నాటికను వీక్షించేందుకు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమానికి ముందుగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి నాటిక ప్రదర్శనను ప్రారంభించారు. అంబేద్కర్ జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, వివక్షకు వ్యతిరేకంగా చేసిన పోరాటం, విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత, సామాజిక సమానత్వం కోసం సాగించిన ఉద్యమం, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన కృషి, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్ర తదితర అంశాలను కళాకారులు నాటిక రూపంలో ఎంతో ఆసక్తికరంగా ప్రదర్శించారు.అంబేద్కర్ జీవితాన్ని నేటి తరానికి కళ్లకు కట్టినట్లు చూపించడంతో పాటు ఆయన ఆలోచనలు, ఆశయాలు, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతను నాటికలో చక్కగా వివరించారని వీక్షకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కళాకారుల నటన, సంభాషణలు, నాటికలోని సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు అంబేద్కర్ జీవిత విశేషాలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. విద్య, సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం వంటి అంశాలపై నాటిక ద్వారా చైతన్యం కల్పించారని పలువురు తెలిపారు.

ఆదివారం 'సత్యశోధన' నాటకం.....



ఇదే ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర ఆధారంగా 'సత్యశోధన' నాటకాన్ని ప్రదర్శించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సంస్కరణల కోసం చేసిన కృషి, విద్యా ఉద్యమం, మహిళా విద్యకు అందించిన ప్రోత్సాహం, అణగారిన వర్గాల హక్కులు, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన సాగించిన పోరాటం వంటి అంశాలను ఈ నాటకం ద్వారా ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం జరిగే 'సత్యశోధన' నాటకాన్ని కూడా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై వీక్షించాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు, బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా, ముస్కే సమ్మయ్య, మోతుకూరి కొమురయ్య, ఎస్ఓ టు జీఎం కృష్ణ ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, ఇతర అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానికులు, పెద్ద సంఖ్యలో చిన్నారులు హాజరయ్యారు.అంబేద్కర్ జీవితాన్ని, ఆయన ఆశయాల ను నాటిక రూపంలో ప్రజలకు అందించిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడ మీ కళాకారులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. సింగరేణి ఆధ్వర్యంలో ఇటువంటి సాంస్కృతిక, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

## చేయూత పించన్ల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

ప్రభుత్వం కల్పించిన అవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 8, (ప్రజా జ్యోతి)** గత కొంతకాలంగా చేయూత పింఛన్ల మంజూరు కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. జిల్లాలోని అర్హులందరూ తమ అర్హతకు అనుగుణంగా సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు గ్రామ పంచా యతీ కార్యదర్శి ద్వారా సంబంధిత ఎంపీడీవో కార్యాల యంలో, పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ వార్డు అధికారుల ద్వారా సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాల ని తెలిపారు. దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు తమ దరఖాస్తులను ఎంపీడీవో/మున్సి పాలిటీ కార్యాలయాల్లో సమర్పించాలని, ఫైలేరియా పింఛను దారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో, డయాలసిస్, సికిల్ సెల్, హీ మోఫిలియా వ్యాధులతో బాధపడుతున్న వారు రి మ్స్, ఆదిలాబాద్‌లో దరఖా స్తు చేసుకోవాలని సూచిం చారు.ఇప్పటికే దరఖాస్తు చేసి పింఛను మంజూరు పెండింగ్‌లో ఉన్నవారు కూ డా తప్పనిసరిగా మళ్లీ దర ఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.దరఖాస్తుతో పాటు ఫోటోతో కూడిన దర ఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు తప్పనిసరి గా జతపరచా లని తెలిపారు. వితంతు పింఛనుకు మరణ ధృవీకరణ పత్రం, మర ణించిన వారి ఆధార్ కార్డు, ఒంటరి మహిళ పింఛనుకు తహసీల్దార్ ధృవీకరణ పత్రం లేదా విడాకుల పత్రం, ఆధారితుల ఆధార్ కార్డు, దివ్యాంగుల పింఛనుకు సదరం ధృవీకరణ పత్రం సమర్పించాలని పేర్కొన్నారు. అవసరమైన పత్రాలు లేకుండా సమర్పించిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని కలెక్టర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదా రులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని త్వరిత గతిన దరఖాస్తులు సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నిజం చెప్పడమే నేరమా?

కేసులతో జర్నలిజం గొంతు నొక్కలేరు: సూరన్న



**ఆసిఫాబాద్ ఆగష్టు 8 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రశ్నిస్తే కేసులు పెట్టి జర్నలిజం గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని నాబత్తుఅఖు ఎఎ సీఈఓ సూరన్న ఆరోపించారు. హైదరాబాద్‌లో అరెస్టైన తనను, జర్నలిస్ట్ దేవన్నను పోలీసులు ఆసిఫాబాద్‌కు తరలిస్తున్న నేపథ్యంలో ఆయన ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టపరంగా పోరాడతామని స్పష్టం చేశారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి బోర్కుట్ వెంకట్‌పై ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఏపీఓ రాజన్న వద్ద నుంచి రూ.8 లక్షలు తీసుకున్నారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బాధితుడు తమను ఆశ్రయించాడని సూరన్న తెలిపారు. బాధితుడు అందించిన వివరాలు, ఆధారాలు, ఫిర్యాదు ఆధారంగానే వార్తలు, వీడియోలు ప్రసారం చేశామని పేర్కొన్నారు. ఎవరినీ దోషిగా నిర్ధారించడం తమ ఉద్దేశం కాదని, నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని మాత్రమే కోరామని చెప్పారు. వార్తలు ప్రసారం చేసిన తర్వాత బాధితుడికి తొలుత రూ.60 వేలు, ఇటీవల మరో రూ.50 వేలు.. మొత్తం రూ.1.10 లక్షలు తిరిగి అందినట్లు సమాచారం వచ్చిందన్నారు. మిగిలిన రూ.6.90 లక్షలు కూడా బాధితుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాత్రమే కోరామని తెలిపారు. తమపై బ్లాక్‌మెయిల్, బెదిరింపులు లేదా వ్యక్తిగత దూషణలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలను సూరన్న ఖండించారు. ఈ వ్యవహారంలో తాము ఎవరినుంచీ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతాలు తదితర మార్గాల్లో ఎలాంటి నగదు లావాదేవీలు జరగలేదని తెలిపారు. అవసరమైతే బ్యాంకు స్టేట్‌మెంట్లు, డిజిటల్ లావాదేవీల వివరాలు, మొబైల్ రికార్డులు సహా అన్ని ఆధారాలను దర్యాప్తు అధికారులకు అందిస్తామని పేర్కొన్నారు. మీడియా ప్రజల తరఫున ప్రశ్నించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని సూరన్న అన్నారు. కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా చట్టంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తామని, న్యాయ స్థానం ముందు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. "నిజాన్ని తాత్కాలికంగా అడ్డుకోవచ్చు.. శాశ్వతంగా దాచలేరు. చివరకు వాస్తవాలే గెలుస్తాయి" అని సూరన్న స్పష్టం చేశారు.

## వంజర్ మహాలక్ష్మి దేవాలయం మూసివేత



**సారంగాపూర్, ఆగస్టు 8:(ప్రజా జ్యోతి** వంజర్ గ్రామంలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద నేడు ప్రత్యేకంగా కమ్మటి వంటలు నిర్వహించనున్నట్లు ఆలయ పంతులు విఘ్నేశ్వర, గుమ్ముల సాయినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం 6.30 గంటలకు ఆలయ ద్వారాలు మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించే గంగ పోచమ్మ జాతర సందర్భంగా ఆలయ ద్వారాలు తిరిగి తెరుచుకుంటాయని తెలిపారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి, ఆలయ సమయాలను దృష్టిలో ఉంచుకుని దర్శనానికి రావాలని పంతులు విఘ్నేశ్వర, గుమ్ముల సాయినాథ్ కోరారు.

## కేరమేరి లో నూతనంగా ఎన్నికైన మండలం అధ్యక్షుడు కు ఘన సన్మానం



**కేరమేరి ఆగస్టు 8(ప్రజా జ్యోతి** కెరమెరిమండలంలోనిశనివారం కోలాం సంఘం ముఖ్య నాయకులు నూతన కెరమెరి మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహమ్మద్ సుజాయిత్ ఖాన్ గారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుజాయిత్ ఖాన్ మాట్లాడుతూ మండలంలోని కోలాం గ్రామాలను అతిత్వరలో సందర్శించి వారి సమస్యలను పివో మరియు ఆత్రం సుగుణక్క ద్వారా మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోలాం నాయకులు మడవి రాజు, ఆత్రం రాజు, కుమ్రాం మారుతి, ఆత్రం దేవరావ్, సిడాం మారుతి సీనియర్ నాయకులు సిడాం జగన్నాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఎల్ఓసీ చెక్కు అందజేత



**సారంగాపూర్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** వంజర్ గ్రామానికి చెందిన ముక్కెర భోజన్న అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం కోసం మంజూరైన రూ.2 లక్షల ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారం తమ కుటుంబానికి ఎంతో భరోసానిచ్చిందని పేర్కొన్నారు.

## పిల్లల నోటి నుండి వినబడే ఒకే నినాదం

**జైశ్రీరామ్ జై హనుమాన్**



**దిలావర్ పూర్ , ఆగస్టు 8 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలో గత కొన్ని సంవత్సరాల నుండి పెద్ద హనుమాన్ టెంపుల్ ఆధ్వర్యంలో పిల్ల లకు హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనివల్ల పిల్లలలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ధైర్యం పెరుగుతా యని తెలిపారు. పిల్లలు ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం స్నానం చేసి, దేవుని ముందు దీపం వెలిగించి, భక్తితో చదవడం నేర్పించాలి. పిల్లల పూజా విధానం తయారీ ఉదయం స్నానం చేసి లేదా సాయంత్రం కాళ్ళు, చేతులు కడుక్కొని పీఠంపై కూర్చో ని హనుమాన్ చాలీసా ను చదవాలని వారు తెలిపారు. చిన్నారులు తేలికగా అర్థం చేసుకోవ డానికి వీలుగా, ముందుగా చిన్న శ్లోకాలు ఆ తర్వాత నెమ్మదిగా హనుమాన్ చాలీసాను స్పష్టంగా చదివించా అనే ఉద్దేశంతో ప్రతి శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తారు అనంతరం చాలీసా పూర్తయిన తర్వాత హనుమంతునికి నమస్కరించి, ప్రసాదం సమర్పిస్తారు.

## అధికారి తప్పు చేయకుంటే.. నగదు ఎందుకు?

**రూ.1.30 లక్షల వ్యవహారంపై నిజాలు నిగ్గుతేల్చాలి: సీపీఎం**




**ఆసిఫాబాద్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి** జిల్లా వ్యవసాయ అధికారి తప్పిదం ఏమీ లేదని పోలీసులు చెబుతున్న నేపథ్యంలో ఆయనకు సంబంధించిన రూ.1.30 లక్షల నగదు వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ అధికారి తప్పు చేయలేదని అధికారుల దర్యాప్తులో తేలితే, ఆయన నుంచి రూ.1.30 లక్షలు ఎందుకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందో స్పష్టం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇద్దరు వ్యక్తులు సోషల్ మీడియా జర్నలిస్టులమంటూ వ్యవసాయ అధికారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారని తెలిపారు. ఈ క్రమంలో రూ.20 లక్షలు డిమాండ్ చేసి, జూలై 26న రూ.1.30 లక్షలు నగదుగా తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారని అన్నారు. అయితే నగదు చెల్లింపునకు దారితీసిన పరిస్థితులు, ఆ సమయంలో జరిగిన పరిణామాలపై కూడా సమగ్రంగా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని జిల్లా వ్యవసాయ అధికారి పాత్రపై కూడా పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని దినకర్ కోరారు. డిజిటల్ ఆధారాలు, ఫోన్ కాల్స్, ఆర్థిక లావాదేవీలను పరిశీలించి అసలు వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడే ప్రయత్నాలను కఠినంగా అరికట్టాలని కోరారు.

## లింగాపూర్ లో ఘణంగా బోనాల పండుగ



**కడెం, ఆగస్టు 8(ప్రజా జ్యోతి):** మండలం లోని లింగాపూర్ శాంతినికేతన్ విద్యాలయంలో శనివారం బోనాల పండుగ ఉత్సవాలు పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు వివిధ వేషధారణతో సంస్కృతి సాంప్రదాయాల మధ్య నృత్యాలు చేస్తూ విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పాఠశాల నుండి పోచమ్మ టెంపుల్ వరకు ర్యాలీగా వెళ్లి అమ్మవారికి బోనాలు, నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. విద్యార్థుల అమ్మవారు, పోతురాజుల వేషధారణ చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ గనగోని నిషిత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ఈ బోనాల పండుగ జరుపుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మాకర్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవసరాలను బట్టి నీటి వినియోగం జరగాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**లక్ష్మణ చాంద, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** రైతుల పంటల అవసరాలను ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా నీటి వినియోగం చేపట్టాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు. శనివారం రోజున సాయంత్రం ఆయన లక్ష్మణ చాంద మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఉన్న చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులోని నీటి మట్టం, గ్రామంలోని వ్యవసాయ సాగు నీటి అవసరాలను బేరీజు వేసుకొని నీటిని విడుదల చేయాలని సూచించారు. ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీరు అందేలా, వృథా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం చెరువు తూము పరిస్థితిని, కట్ట దృఢత్వాన్ని అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడే ఉన్న స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి, చెరువు కింద సాగవుతున్న పంటల రకాలు, మొత్తం ఆయకట్టు విస్తీర్ణం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువత కు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యం

**మాజీ మంత్రి జోగు రామన్న**

**సీసీఐ సాధన సమితితో కలిసి రిలే నిరాహార దీక్షస్థలం పరిశీలన**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 8, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ యువతకు స్థా నికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా సీ సీఐ సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ ఎంతో దోహదప డుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జోగు రామన్న అన్నారు. సీసీఐ పరిశ్రమ పునరుద్ధరణ కోసం సీసీఐ సాధన సమితి ఆధ్వ ర్యంలో చేపడుతున్న ఉద్య మానికి బీఆర్ఎస్ పార్టీ సం పూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునరుద్ధ రణ కోసం సీసీఐ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడు తున్న ఉద్యమంలో భాగం గా ఆగస్టు 9 నుంచి సెప్టెంబ ర్ 10 వరకు అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించను న్న రిలే నిరాహార దీక్షల ఏ ర్పాట్లను మాజీ మంత్రి జోగు రామన్న సీసీఐ సాధన సమితి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భం గా జోగు రామన్న మాట్లాడు తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ల కక్కుర్తిలో పడి అదిలాబాద్ యువత భవిష్యత్తును అంధకారం చేస్తు న్నారన్నారు. సీసీఐ సాధన సమితి చేపట్టే రిలే నిరాహార దీక్షలతో పాటు భవిష్యత్‌లో నిర్వహించే అన్ని కార్యక్రమా లకు బీఆర్ఎస్ పార్టీ అండ గా ఉంటుందని తెలిపారు. సీసీఐ పరిశ్రమ పునరుద్ధరణ కోసం సాధన సమితి చే పట్టే కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు ముందుండి పాల్గొం టాయని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కీలకంగా ఉన్న సీసీఐ పరిశ్రమను పునరుద్ధ రించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమ విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీసీఐ పరిశ్రమను పునరుద్ధరించే లక్ష్యంతో సాధన సమితి చేస్తున్న ఉద్యమానికి యువతకు అండగా నిలుస్తామని జోగు రామన్న హామీ ఇచ్చారు. సీసీఐ పరిశ్రమ పునరుద్ధరణతో ఆదిలాబాద్ యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు పెరుగుతా యని అన్నారు.రిలే నిరాహార దీక్షలకు ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, విద్యార్థి సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రౌతు మనోహర్, సీసీఐ సాధన కమిటీ కో-కన్వీనర్ విజ్జగిరి నారాయణ, కొండ రమేష్, లోకారి పోశెట్టి, వెంకట నారాయణ, అన్నమొల్ల కిరణ్, జగన్ సింగ్, విద్యార్థి సంఘం నాయకులు మడావి గణేష్, ఇషాంత్, నాగేందర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆషాఢమాస గోరింటాకు సంబరాలు

**గోరింటాకు ప్రత్యేకత గురించి వివరించిన ఉపాధ్యాయురాలు**




**ఆదిలాబాద్ టౌన్ , ఆగస్ట్ 8( ప్రజా జ్యోతి )** బేల లోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆషాఢ మాస గోరింటాకు సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు . విద్యార్థినీలు, ఉపాధ్యాయురాల్లు చేతికి గోరింటాకును పెట్టుకున్నారు. ఈ సంద ర్భంగా మహిళల ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ఆషాఢ మాసం రాగానే మహిళల చేతులకు గోరింటాకు కళ మరింత పెరుగుతుంది. భారతీయ సంప్రదాయంలో గోరింటాకు కేవలం అలంకరణ మాత్ర మే కాదు, సౌభాగ్యానికి, ఆరోగ్యానికి ప్రతీకగా భావిస్తారు. ప్రతి శు భకార్యంలో గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ ఉన్నప్పటికీ, ఆషాఢ మాసంలో దీనికి మరింత విశిష్ట స్థానం ఉంది అని తెలిపారుఈ సందర్భంగా విశిష్టతను వివరిస్తూ ఆషాఢంలో గోరింటాకు ఎందుకు ప్రత్యేకతను వివరిస్తూ ఎండ కాలం వెళ్లి వర్షాకాలం ప్రారంభం దృష్ట్యా ఈ కాలంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల క్రిమికీటకాలు, అంటువ్యాధులు పెరిగే అవకాశం ఉంటుంది. ఆయుర్వేదంలో గోరింటాకు చల్లదనాన్ని ఇచ్చే ఔషధ గుణాలు కలిగిన మొక్కగా భావిస్తారు అని తెలిపారు ఈ సందర్భంగా గోరింటాకు వల్ల కలిగే లాభాలు ప్రయోజనాలు వివరిస్తూ శరీరంలోని అధిక వేడిని తగ్గి స్తుంది.చేతులు, కాళ్లలో ఇన్ఫెక్షన్లు రాకుండా సహాయపడుతుందని నమ్మకం.గోళ్ల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. జుట్టుకు సహజ కండిషనర్‌లా ఉపయోగపడుతుంది. మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఆయుర్వేదంలో పేర్కొంటారు అని అన్నారు అయితే, గర్భాశయ ఆరోగ్యం లేదా సంతానోత్పత్తి సామర్థ్యంపై గోరింటాకు ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుందనే విషయానికి బలమైన ఆధారా లు లేవనిగుర్తుంచుకోవాలి అని తెలిపారు. గొరింటాకు స్త్రీలకు ప్రకృతి ప్రసాదించిన వరమనే చెప్పాలి. పెళ్ళికాని అమ్మాయిలకు గోరింట ఎర్రగా పండితే మంచి మొగుడు వస్తాడని అంటారు.పెళ్ళైన వారు పెట్టుకొంటే .. బాగా పండితేతమ భర్త పై ఉన్న ప్రేమ గాఢతని తెలియ చేస్తుందంటారు. ఎర్రగా పండకపోతే కొందరు బాధపడిపోతూ వుంటారు ఎవరి శరీర తత్వాన్ని బట్టి అలా పండుతుంది .గోరింటాకు పండితే రెండు రకాలయిన రంగులలో (ముదురు ఎరుపు మరియు లేత నారింజ ) వుంటుంది. గోరింటాకు ఒక సౌందర్య సాధన కోసమే కాదు ఇది ఒక అద్భుత ఔషధం కూడా .కేవలం ఆడవాళ్లకే కాదు మగవారు కూడా దీనిని ఉపయోగించే వారు.ఎర్రగా పండడమంటే ...శరీరం లోని వేడిని లాగేసి బయటకు వచ్చే క్రమంలో ఇది ఎర్రగా మారుతుంది.దానినే మనం బాగా పండింది అంటాము .ఈ కాలంలో కొన్ని హిందూ పండుగలలో గోరింటాకు ను తప్పని సరిగా పెట్టుకోవాలంటారు. దీనిలో ఉన్న ముఖ్య ఉద్దేశ్యం పండుగలప్పుడు సౌందర్యంగా చేతులను కాళ్లను అలంకరించడం కోసమని కాదు ,పండుగ సమయాల్లో స్త్రీలు ఎక్కువగా తడి నీళ్లలో తిరుగుతూ పనిచేస్తూ వుంటారు దానివలన కాలి మడిమెలు వాయడం,మడిమెలు పగలడం జరుగుతుంటాయి, దాని వలన ఎంతో బాధగా వుంటుంది గోరింటాకు ఇలాంటి బాధలనుండి ఉపశమనం కలిగిస్తుంది. గోరింటాకులో ఉన్న మరో అద్భుత గుణం గోరుచుట్టుని రాకుండా చేస్తుంది.శరీరం పైన వచ్చే పుండ్లు వంటి వాటిపైన గోరింటాకు పెడితే త్వరగా ఉపసమనం కలిగి అవి తగ్గిపోయేలా చేస్తాయి.పూర్వకాల లో కొన్నిసంప్రదాయాల వారు, పుట్టే పిల్లలు తెల్లగా పుట్టాలని గోరింటాకుని తినేవారట. గోరింటాకు కేవలం చేతులకు కాళ్ళకు కాదు జుట్టుకి కి కూడా ఎర్రదం వచ్చేలా చేస్తుంది. జుట్టుకోసం కండిషనర్ ఉపయోగిస్తుం టాం.గోరింటాకు కంటే కండిషనర్ ఉంటుందా చెప్పండి, గోరింటా కు పెడితే జుట్టు మృదువుగా ఉండేలా చేసి జుట్టుకు సహజ మయిన ఎరుపు రంగులో మార్చి మరింత అందం గా చేస్తుంది అని అన్నారు. ఇలాంటివి వేడుకలను చేయడం ద్వారా మన పిల్లలకు మన సంస్కృ తి. మన సాంప్రదాయాలు. మన ఆచారాలు. మన పద్ధతులు. మన ధర్మాలు. విలువలు నేర్పినవారం అవుతామని అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కొమ్ము కృష్ణ కుమార్, ఉపాధ్యా యులు, ఉపాధ్యాయురాలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన గిరిజన విద్యార్థి నీలు



**ఇచ్చోడ, ఆగస్టు 8, (ప్రజా జ్యోతి )** ఇచ్చోడ మండలం మేడిగూ డ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు)లో విద్యార్థినీలు బోనమె త్తారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల తో కలిసి వి ద్యార్థినీలు ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు జరు పుకున్నారు. పాఠశాల డి ప్యూటీ వార్డన్ పద్మ, పాఠ శాల సిబ్బంది కిషన్ సింగ్, విశ్వనాథ్, బదిరావు, సుజలమని, విమలక్ష్మి, సంధ్య, ఆనందరావు, రమేశ్, ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొనారు. పాఠశా లనుంచి సమీప గ్రా మంలోాలువై ఉన్న అమ్మవారి ఆ లయానికి వెళ్లి అమ్మ వారికి బోనాలు సమర్పించి మొ క్కులు తీర్చుకున్నారు.

## గిరిజన డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 8, (ప్రజా జ్యోతి )** అదిలాబాద్ జిల్లా కేంద్రం లోని గిరిజన డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ ఆది వాసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రాంజీ గొండు, కొమురం భీమ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, గోండి దిం సానృత్యాలు చేసి వేడుకలను ప్రారంభించారు. ఈకా ర్యక్రమంలో విద్యార్థులు బోధనా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అటవీ ప్రాం తాల్లో నివసించే ఆదివాసీల హక్కులను కాపాడటానికి, వారి సంస్కృతిని, సంప్రదాయాలను రక్షించడానికి, వారి సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడానికి ఆదివాసి దినోత్స వాన్ని జరుపుకుంటారని కళాశాల ప్రిన్సిపల్. డాక్టర్.ఎం. శివ కృష్ణ వివరించారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు

**కరీంనగర్ :** పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం స్కూల్ క్యాబినెట్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు క్రీడలు, క్రమశిక్షణ, సాంస్కృతిక విభాగాల లీడర్లు, డిప్యూటీ లీడర్లను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇ-బ్యాలెట్ విధానంలో ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే బూత్, ఎన్నికల, ప్రిసైడింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించడం విశేషం. ముఖ్య అతిథులుగా ఏసీపీ తంగేళ్ల ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సుగాటి కోటేశ్వర్ రావు, విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు హాజరై విద్యార్థులకు నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అతిథులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు, రాకేశ్ తదితరులు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శతచండీ యాగంతో

## ఇందూరు పావనం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**ఇందూరు:** శత చండీయాగంతో ఇందూరు పావనమైందని, లోక కళ్యాణార్థం యాగం చేయడం అద్భుతమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన శత చండీయాగం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ యాగంతో ఎల్ నినో పరిస్థితులను అధిగమించి మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల యాగం ఫలితం మొదటి రోజే చూశామని సమృద్ధిగా వర్షం కురిసిందని గుర్తు చేశారు. రైతు బాగుంటే అందరూ బాగుంటారని, దేశం బాగుంటుందన్నారు. హిందూ ధర్మంలో మాత్రమే "సర్వే జన సుఖినో భవంతు" అని అంటారని, అందరికోసం వేడుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యాగం నిర్వహణకు కృషి చేసిన అన్ని సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రొంపి కుంటలో చేనేత దినోత్సవం.

**కమాన్ పూర్ :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేత ఆధ్వర్యంలో "ఆత్మీయ సన్మాన కార్యక్రమం" శుక్రవారం రాత్రి రొంపికుంటలోని పద్మశాలి భవనంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఇటీవల నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, రామగుండం కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ కుందారపు శంకర్ లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2025–26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించి ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, నాగారం, గొల్లపల్లి, సిద్ధిపల్లి, జూలపల్లి, కల్వచర్ల, నాగెపల్లి గ్రామాలకు చెందిన పద్నాలుగు మంది పద్మశాలి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిపి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కల్వచర్లకు చెందిన వేముల చరత్ చంద్ర 576 మార్కులతో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పద్మశాలి కుల బంధువులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చేనేత వృత్తిని కాపాడుకోవడంతో పాటు విద్యలో పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తున్న కుందారపు బాపు సేవలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, సాయిరి మహేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు భీముని వెంకటస్వామి, మాజీ సర్పంచి/మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి, రామగిరి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, జర్నలిస్ట్ మాటేటి కుమార్, జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కూచన మల్లయ్య మహర్షి ఓదెల పద్మశాలి మండల అధ్యక్షులు పర్స రమేష్, సిద్ది పల్లె సర్పంచ్ శ్రీమతి బంగారు కళ్యాణి మహేష్, చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ కౌన్సిలర్ ములుకుంట్ల కృష్ణస్వామి, మాజీ సర్పంచులు రామ్ రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, వార్డు సభ్యులు కొండి అనిల్, కనుకుంట్ల రాజేందర్, మానాల ప్రభాకర్, వేముల వెంకటేశం, మెరుగు శ్రీనివాస్, తదితర నాయకులు మరియు పెద్దఎత్తున కుల బంధువులు పాల్గొన్నారు.

## అడవి కుందేలను వేటాడిని నలుగురు

## అరెస్ట్

**నిందితుల ఇంట్లో సోదాలు.. మృత కుందేలు స్వాధీనం**

**తాండూర్ :** అడవి కుందేలును వేటాడిని ఘటనపై అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామంలో అందిన సమాచారం మేరకు మండిగ శ్రీకాంత్ ఇంట్లో అటవీ అధికారులు సోదాలు నిర్వహించగా మృతిచెందిన అడవి కుందేలు లభ్యమైంది.అనంతరం శ్రీకాంత్ను విచారించగా.. కొత్తపల్లి గ్రామంలో టెకం రమేష్, బండి కార్తీక్, దూల రాకేష్తో కలిసి అడవి కుందేలును హతమార్చి తంగళ్లపల్లికి తీసుకువచ్చినట్లు అధికారుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.దీంతో నలుగురిని అదుపులోకి తీసుకున్న అటవీ అధికారులు కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం బెల్లంపల్లి రేంజ్ కార్యాలయానికి తరలించారు.ఈ దాడిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కే. గౌరీ శంకర్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎం. రాజమణి, టీ. గోపికృష్ణ పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి..

## బోనాల పండుగ వేడుకలు

**కమాన్ పూర్ :** తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సంప్రదాయ పండుగ బోనాలు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగను లిటిల్ మాస్టర్స్ స్కూల్ ? రొంపికుంటలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాల విశిష్టతను తెలియజేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను చిన్నారులకు పరిచయం చేసి, వాటి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించడం జరిగింది. స్కూల్ కరస్పాండెంట్: జంగిలి మల్లేష్ యాదవ్ కొయ్యడ కుమార్ యాదవ్ రజిత కొమలత స్వాతి శృతి భాగ్యలక్ష్మి నిరోష ప్రవళిక అంజలి పాల్గొన్నారు.

## గేదె అడ్డురావడంతో

## బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

**తాండూర్:** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రేచిని గ్రామానికి చెందిన గోగర్ల ప్రవీణ్ (26) మృతి చెందాడు.తాండూర్ ఎస్సై ప్రసాదరావు తెలిపిన వివరాల ప్రకారం ప్రవీణ్ తాండూర్ ఐబీ నుంచి మోటార్‌సైకిల్‌పై రేచిని గ్రామానికి వెళుతుండగా ఎన్టీఆర్ కాలనీ దాటిన అనంతరం గేదె అడ్డుగా రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ప్రవీణ్ మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి తండ్రి గోగర్ల రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాదరావు తెలిపారు. మృతుడు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడని, ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు.

## హనుమాన్ టెంపుల్‌లో నూతన రూమ్

## నిర్మాణం..

**దాతలు ముందుకు రావాలని భక్తుల కోరిక..**

**జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ హనుమాన్ టెంపుల్×లో భక్తుల సౌకర్యార్థం కొత్త రూమ్ నిర్మాణం చేపడుతున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి సంవత్సరం జరిగే సామూహిక గణేష్ నవరాత్రులు మరియు దుర్గామాత నవరాత్రుల వేడుకల సమయంలో భక్తులకు, పూజా సామాగ్రి నిల్వకు స్థలం సరిపోవడం లేదు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో నూతన గది కట్టే పనులు ప్రారంభించారు. ఈ నిర్మాణ పనులతో పాటు ఆలయ అభివృద్ధి కొరకు కూడా నిధులు అవసరం ఉన్నాయి. కావున దాతలు, భక్తులు, స్థానికులు ముందుకు వచ్చి గుడి అభివృద్ధికి విరాళాలు అందించాలని గణేష్ నగర్ భక్తులు కోరుకుంటున్నారు.

## కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం ట్రస్ట్

## ఆధ్వర్యంలో ఏ ఎస్ ఐకి సత్కారం

**చొప్పదండి :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు పుణ్య క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న కొండగట్టు ఓట్ పోస్ట్ ఇంచార్జ్ ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ ను సేవా గుణం గుర్తించి గౌడ ప్రభంజనం సేవా

## అధికారి బెదిరింపు..

## రూ.1.30 లక్షల వసూళ్లు!

**సోషల్ మీడియా జర్నలిస్టులమంటూ ఒత్తిళ్లు.. ఇద్దరి అరెస్ట్**



**ఆసిఫాబాద్ ఆగస్టు 8 ప్రజా జ్యోతి** జిల్లా వ్యవసాయ అధికారిని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులను ఆసిఫాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం ఆసిఫాబాద్ డీఎస్పీ బి.అశోక్ వివరాలు వెల్లడించారు. దహేగాం మండలానికి చెందిన బుతే దేవేందర్ (30), చింతలమానేపల్లి మండలం గంగాపూర్‌కు చెందిన దుప్ప సురేష్ (30)ను నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 5న ఆసిఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం రాధిక ట్రేడర్స్ యజమానితో దేవేందర్‌కు ఉన్న వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో ఆ దుకాణాన్ని మూసివేయించేందుకు వ్యవసాయ అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు. అయితే దుకాణానికి సంబంధించిన లైసెన్సులు, రికార్డులు సక్రమంగా ఉన్నట్లు అధికారుల విచారణలో తేలిందన్నారు.అనంతరం దేవేందర్, సురేష్ ఫోన్ కాల్స్, వీడియోలు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా వ్యవసాయ అధికారిపై ఒత్తిడి తెచ్చి డబ్బులు డిమాండ్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. మొదట రూ.20 లక్షలు డిమాండ్ చేసి.. బెదిరింపుల ద్వారా జూలై 26న రూ.1.30 లక్షలు నగదుగా తీసుకున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి వాట్సాప్ చాట్స్, సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు, స్క్రీన్‌షాట్లు తదితర డిజిటల్ ఆధారాలను సేకరించినట్లు వెల్లడించారు.

**హైదరాబాద్‌లో అరెస్ట్**

ఆసిఫాబాద్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవి ఆధ్వర్యంలోని బృందం గురువారం హైదరాబాద్‌లో నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకుని ఆసిఫాబాద్‌కు తరలించింది. అనంతరం కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

**పాత కేసు కూడా..**

నిందితుల్లో ఒకరైన దుప్ప సురేష్‌పై కాగజ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని ఓ పోలీస్‌స్టేషన్‌లో గతంలో పోక్సో చట్టం కింద కేసు నమోదై విచారణలో ఉన్నట్లు పోలీసు రికార్డుల పరిశీలనలో వెల్లడైందని డీఎస్పీ తెలిపారు. మైనర్ బాలికకు సంబంధించిన వివరాలు, వీడియోలను సోషల్ మీడియాలో బహిర్గతం చేసిన వ్యవహారంలో ఆ కేసు నమోదైనట్లు పేర్కొన్నారు.కేసులో డిజిటల్ ఆధారాలు, ఆర్థిక లావాదేవీలు, ఫోన్ కాల్స్, ఇతర సాక్ష్యాలను సేకరిస్తున్నామని, సమగ్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నేరం రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ బి.అశోక్ తెలిపారు.

## భవనంపై జారిపడి

## కార్మికుడు మృతి

**ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా పోచారం జోడిమెట్ల హరి హర కన్స్ట్రక్షన్ లో విషాదం జరిగింది మధ్యప్రదేశ్ కు చెందిన వినోద్ కుమార్( 37) భవన కార్మికుడు 15వ అంతస్తులో పెయింట్ వేస్తుండగా భవనం పైనుంచి ప్రమాదవశాత్తు శనివారం కిందపడి మృతి చెందాడు తోటి భవన కార్మికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోచారం ఐటీ కారిడాల్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు